అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు
1
ఆదివారం 8 జనవరి 2023



ఎమ్మెల్సీ ని కలిసిన బీఆర్ఎస్ నాయకుడు

శాయంపేట : హైదరాబాద్ కుందన్‌బాగ్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో శనివారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వినుకొండ శంకరాచారి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలో పరిస్థితులపై ఎమ్మెల్సీ ఆరాతీసినట్లు తెలిపారు.

హన్మకొండ జిల్లాలో

తరుగుతో రూ.7.50 కోట్ల నష్టం



1.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

87 కొనుగోలు కేంద్రాల మూసివేత..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1 లక్షా 16 వేల 823 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. బస్తాకు 3-4కిలోల తరుగు తీయడంతో రైతులు సుమారుగా రూ.7.50 కోట్ల నష్టాన్ని చవిచూశారు. కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ ఎ ధాన్యం 76 వేల 256 మెట్రిక్ టన్నులు, కామన్ వెరైటీ 38 వేల 690 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటికే జిల్లాలో 87 కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. మరో 67 కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ప్రస్తుతం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఐకెపి కింద 51 కేంద్రాలను, పిఎసిఎస్ కేంద్రాలు 103ఏర్పాటు చేశారు. ఐకెపి కేంద్రాల్లో గ్రేడ్-ఎ రకాన్ని 25 వేల 365 మెట్రిక్ టన్నులు, కామన్ వెరైటీని 11 వేల 156 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. పిఎసిఎస్‌లలో గ్రేడ్ ఎ రకాన్ని 50వేల 890, కామన్ వెరైటీని 27 వేల 533 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. హన్మకొండ జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బస్తాకు 3-4 కిలోల తరుగు తీయడంతో జిల్లాలో రైతులు సుమారు రూ.7.50 కోట్ల మేరకు నష్టపోయారు. అక్రమంగా తరుగుతీసే విధానంపై రైతులు ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు ప్రేక్షక పాత్రనే పోషించారు తప్పా మిల్లర్లను అదుపు చేయలే కపోయారు. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం తప్పలేదు. జిల్లాలో 154 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటికే 87 కొనుగోలు కేంద్రాలను మూసివేయగా, ప్రస్తుతం 67 కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. త్వరలోనే ఈ కేంద్రాలను కూడా మూసివేయను న్నారు.

హన్మకొండ జిల్లాలో ఐకెపి కేంద్రాలలో 7,817 మంది రైతుల నుండి 36 వేల 758 క్వింటాళ్ల ధాన్యాన్ని, పిఎసిఎస్ కేంద్రాలలో 18 వేల 36 మంది రైతుల నుండి 80 వేల 65 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. మొత్తంగా 25 వేల 853 మంది రైతుల నుండి 1 లక్షా 16 వేల 823 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందుకుగాను 239.85 కోట్లను రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సి వుంది. ఇందులో ఇప్పటి వరకు రూ.236.12 కోట్లను మాత్రమే చెల్లించారు.

తరుగుతో రూ.7.50 కోట్ల నష్టం

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిల్లర్లు ఇష్టారాజ్యంగా బస్తాకు రూ.3-4 కిలోల తరుగు కోత పెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. 26 వేల మంది రైతుల నుండి ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ కేంద్రాల్లో ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు భిన్నంగా బస్తాకు 3-4 కిలోలు కోత పెట్టడం రైతులకు నష్టదాయకంగా పరిణమించింది. ఈ విషయంపై రైతులు, రైతుసంఘాలు, పత్రికల్లో జరుగుతున్న మోసాన్ని బహిర్గతం చేసినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లాలో 26 వేల మంది రైతులు మొత్తంగా రూ.7.50 కోట్ల మేరకు ఈ తరుగుతో తీవ్రంగా నష్టపోయారు.

రూ.14.34 కోట్లు చెల్లించాల్సి వుంది..

హన్మకొండ జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు విషయంలో పెద్ద సంఖ్యలో రైతులకు డబ్బులు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14.34 కోట్లను చెల్లించాల్సి వుంది. 26 వేల 415 మంది రైతులకు 236.12 కోట్లను చెల్లించాల్సి వుండగా, ఇప్పటి వరకు 24 వేల 741 మంది రైతులకు రూ.221.78 కోట్లను చెల్లించారు. మరో 1,674 మంది రైతులకు మరో రూ.14.34 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి వుంది. 98 శాతం మంది రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో చెల్లింపులు జరిగినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు.

దినసరి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నీళ్ల ట్యాంకు ఎక్కి నిరసన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లో దినసరి కార్మికులుగా పనిచేస్తున్న వారందరినీ క్రమబద్ధీకరించాలని దినసరి ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇక సౌందర్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐటిడిఎ కార్యాలయం ముందు దినసరి ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ భవనంపై గల నీళ్ల ట్యాంక్ ఎక్కి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నా ఐటిడిఏ ఉన్నత అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సౌందర్య, ఉపాధ్యక్షులు వెంకటయ్య, కార్యదర్శి పాపమ్మలు మాట్లాడుతూ అర్హులైన వారిని క్రమబద్ధీకరించాలని, 30 శాతం పీఆర్సీ ఇస్తూ ప్రతీనెలా 5లోపు వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులు చనిపోతే వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సెలవులతో కూడిన 12నెలల సంబంధించిన జీతాలు ఇవ్వాలన్నారు. మహిళలకు ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు.సమస్యలను ఐటిడిఏ పిఓ, విద్యాశాఖ అధికారులు పరిష్కరించేంతవరకు సమ్మెను విరమిచేది లేదన్నారు. ఈ సమ్మెలో కార్మికులు ఇక విజయ, చేల శాంత, ఇర్పా రాజేష్, సమ్మయ్య, జయమ్మ మడి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించండి



ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించబడతాయి
సీఐటీయూ సభల్లో ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు
33 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక
రాష్ట్ర అధ్యక్షులుగా మెట్టు రవి ఎన్నిక
ఫిబ్రవరి 16న ఛలో హైదరాబాద్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రెండవరాష్ట్ర మహాసభలు శనివారం కాకతీయ యూనివర్సిటీలో ముగిశాయి. రాబోవు రెండు సంవత్సరాల కాలానికి 33 మందితో నూతన నాయకత్వాన్ని మహాసభ ఎన్నుకోంది ఈ మహాసభలకి తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జె.వెంకటేష్ అధ్యక్ష వహించారు ఈ సందర్భంగా మహాసభకి అతిథిగా హాజరైన సిఐటియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని ఆ బిల్లును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు నూతన విద్యా విధానం ద్వారా ప్రభుత్వ రంగంలో ఉన్న యూనివర్సిటీలు బలహీనపడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోగా ఉద్యోగులు కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఆ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు పాలకులు అవలంభిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ మాట్లాడుతూ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని కాంట్రాక్టు డైలీ వైస్ లంసం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకి కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని మహాసభ తీర్మానం చేసింది యూనివర్సిటీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 25 నుండి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ ఫిబ్రవరి 16న చలో హైదరాబాద్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ మహాసభల్లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు పద్మశ్రీ రాగుల రమేష్ కాకతీయ యూనివర్సిటీ నాయకులు కే చిరంజీవి ఆకుతోట రామచందర్ పెండ్యాల రవి దేశిని రవి రాజేందర్ రాజు లతోపాటు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలోని రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ప్రభుత్వం వెంటనే ఏర్పాటుచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాగుల రమేష్, ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాణిలు డిమాండ్ చేశారు. రవాణారంగ కార్మికుల సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం హనుమకొండ చౌరస్తాలోని ఆటోస్టాండ్ వద్ద గోడపత్రికలను సీఐటీయూ నాయకులు ఆటో కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మోటార్ వాహనాల చట్టం 2019 లో సవరణ చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని, పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలను తగ్గించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 20 లక్షల మంది పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని ప్రధానంగా ఆటో, టాక్సీ, గూడ్స్ రవాణా, స్కూల్ బస్సుల వంటివిభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకని పరిస్థితుల్లో ఈ రంగంలో స్వయం ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వాలు వారి సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయక పోగా వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తుండడంతో ఈ రంగంలో జీవనం సాగించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణారంగం కార్మికుల పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెంచిన ఫైన్‌లను తగ్గించాలని, అనువైన స్థలాల్లో అడ్డాలను ఏర్పాటు చేయాలనే తదితర సమస్యలను పరిష్కరించాలని సిఐటియూ ఆధ్వర్యంలో రవాణా రంగకార్మికుల సంఘర్షణ యాత్రను ఏర్పాటు చేశామన్నారు. ఈ సంఘర్షణ యాత్రను రేపు మధ్యాహ్నం 3 గంటలకు కాజీపేట రైల్వే స్టేషన్‌నందు, హనుమకొండ బస్టాండ్ అడ్డాలో సమావేశం జరుగుతుందని ఆటో కార్మికులందరూ పాల్గొనిజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణలో హనుమకొండ అడ్డా అధ్యక్షులు ఓరుగంటి సదానందం, సోమశేఖర్, ఆకుల చక్రపాణి, పరకాల వేణు, శ్రీనివాస్, రాజు, రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



పరకాలలో బీజేపీ జెండా ఎగురవేస్తాం

బీఆర్ఎస్ నుండి బీజేపీలోకి మొదలైన వలసలు : ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-ఆత్మకూర్

అవినీతి అక్రమాలతో కురుకపోయిన బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసి బీజేపీ జెండా అగురవేయడమే లక్ష్యంగ పెట్టుకోవాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పిలుపు నిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నేత గురుబ్రహ్మ అవార్డు గ్రహీత బయ్యా పైడి కళ్యాణ్ ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో హనుమకొండలో చేరారు. ఆయనకు పార్టీ కండువాకప్పి స్వాగతించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతు పరకాల నియోజికవర్గంలోఅధికార పార్టీ నేతల భూకబ్జాలు,బడుగు బలహీన వర్గాల పై దాడులు దౌర్జన్యాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. నిరు పేదలకు ఇండ్ల స్థలాలు కానీ డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని మోసం చేస్తున్నారని అన్నారు. అధిక విద్యుత్ బిల్లులు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని కేంద్ర ప్రభుత్వాలు పథకాలు తమ ప్రభుత్వమే ఇస్తుందని ప్రజలకు చెప్తూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. వారి తప్పుడు ప్రచారాలను తిప్పి కొడుతూ ఇంటిఇంటికి కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న పథకాలు తెలియచేస్తూ బిఆర్ఎస్ నేతల అక్రమాలనుముమ్మర ప్రచారం చేయాలనీ ఈటల రాజేందర్ బీజేపీ శ్రేణులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వంగల సమ్మి రెడ్డి,వంగల బుచ్చిరెడ్డి, దామెర సర్పంచ్ గురిజాల శ్రీరామ్‌రెడ్డి, సంగె పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు జయంత్ లాల్, తదితరులు పాల్గొన్నారు..

విజయ్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ....



పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న దోపిడీని చూసిన బిఆర్ఎస్ నేతలు,నాయకులు బీజేపీ పార్టీలో చేరుతున్నారని పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామానికి చెందిన

పోగుల యాదగిరి,కటాక్షపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దుంపలపెల్లి జైపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో ఆరాబోయిన జయరామ్,పల్లపు సతీష్,రఘుసాల రాజేశ్వర్ రావు,వాడుకరి రమేష్,వాడుకరి రాజు,నీరుకుల్ల గ్రామానికి చెందిన ఆర్షంఅశోక్,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పెసరు విజయ్‌చందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు వారందరికీ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రోటోకాల్ కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్,బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,ఓబీసీ సెల్ అధ్యక్షులు వెల్దె సదానందం,బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనం సీజ్

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి. రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే సదరు వాహనం సీజ్ చేయబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులను హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు క్రమశిక్షణతో కూడిన ట్రాఫిక్ ను కొనసాగించేందుకు పోలీస్ కమిషనర్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నెల 17వ తేది తరువాత ఇక వాహనదారులు తమ వాహనాల నడిపేందుకుగాను అవసరమయిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగివుండాలని. వాహనదారులు ఏవరైనా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే వారి వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడంతో పాటు వాహన యజమానిపై మోటార్ వెహికిల్ యాక్ట్ 180 మరియు 181 సెక్షన్ల అనుసరించి కోర్టులో చార్జ్ షీట్ సమర్పించడం. జరుగుతుందని. లైసెన్స్ లేని వాహనదారుడు నూతనంగా రవాణా శాఖ నుండి పొందిన లర్నింగ్ లైసెన్స్ పత్రాలను పోలీస్ అధికారులకు సమర్పించిన అనంతరం సీజ్ చేసిన మీ వాహనాన్ని తిరిగి అందజేయడం. జరుగుతుందని.

అలాగే మైనర్లు వాహనాలు నడిపితే వారి వాహనాలు కూడా సీజ్ చేసి, తల్లిదండ్రులకు లేదా వాహన యజమానికిపైన కోర్టులో చార్జ్ షీట్ సమర్పించడంతో పాటు మైనర్లపై కూడా జువైనల్ కోర్టులో చార్జి షీట్ సమర్పించబడుతుందని, అలాగే మైనర్ తల్లిదండ్రులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ అధికారులచే కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం తమ వంతు సహకారాన్ని అందించారలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు తెలిపారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు



నవతెలంగాణ-ధర్మసాగర్

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ముప్పారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిలక రాఘవులు ఆధ్వర్యంలో ముప్పారం శివారులోని సర్వేనెంబర్ 585లో ముప్పారం గ్రామానికి చెందిన 150 మంది పేదలు ఇళ్ల స్థలాల కోసం శనివారం జెండాలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలుఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. . ముప్పారం గ్రామ శివారులోని సర్వే నెంబర్, 585,లో గ్రామంలోని దళితులు, గిరిజనులు, రజకులు, ముదిరాజులు, గౌడ్లు, అన్ని కులాలకు చెందిన పేద ప్రజలందరూ గుడిసెలు వేసుకుంటున్నారని,అర్హులైన పేదలను గుర్తించి 100 గజాల భూమిని కేటాయించి, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు వల్లపు రమేష్, ఉపాధ్యక్షులు మోడం రాజేశ్వరి, కోశాధికారి ప్రమీల, గంట రాజేశ్వరి, ప్రభాకర్, రాజు భాస్కర్,వల్లెపు వెంకటయ్య 150 మంది పేద ప్రజలు పాల్గొన్నారు.

టీయూ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నూతన కమిటి





వరంగల్ : రాష్ట్ర గౌరవ సలహాదారుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేష్, అధ్యక్షులు మెట్టు రవి, ప్రధాన కార్యదర్శి నారాయణ, కోశాధికారి సలార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అమీర్, చిరంజీవిలతోపాటు సహాయ కార్యదర్శులుగామధు,మహేందర్, రాగుల రమేష్, జగదీష్ తో పాటు మరో 4 గురు ఆఫీస్ బేరర్స్, కో-ఆప్షన్, కమిటీ సభ్యులుగా సతీష్,ఎడ్ల రమేష్, పెండ్యాల రవి, ఆకుతోట రాంచందర్, దేశిని రవి, శోభ, దాసరి యాకమ్మ, సతీష్, విజయలక్ష్మి, సమ్మయ్య, రామకష్ణ, మరో 7గురు కో-ఆప్షన్ సభ్యులతో కలిపి మొత్తం 33 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

కంటి వెలుగు నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి

జీడబ్ల్యుఎంసీ కమిషనర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

కంటి వెలుగు నిర్వహణకు పక్క కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో శనివారం అధికారులతో సమావేశమై కంటి వెలుగు కేంద్రాల గుర్తింపు, పటిష్టఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కంటి వెలుగు ఈ నెల 18 నుండి 100 రోజుల పని దినాలు నిర్వహించనున్న నేపథ్యంలో బల్దియా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయలన్నారు. బల్దియా పరిధిలోని 66 డివిజన్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా వెంటనే కంటి వెలుగు కేంద్రాలను గుర్తించాలన్నారు. బల్దియా నోడల్ అధికారైన బల్దియా అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్ వరంగల్, హన్మకొండ డిఎంహెచ్ ఓ లతో సమన్వయం చేసుకొని మొత్తం శిబిరాలు ఎలాంటి లోటుపాట్లు ఉండకుండా సమర్థంగా జరిగే విధంగా చూడాలని అన్నారు. ప్రతి కంటి వెలుగు కేంద్రానికి నోడల్ అధికారులుగా నియమింపబడిన ఏ ఈ, సానిటరీ ఇన్స్పెక్టర్లు ఆయాకేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలు, షామియానాలు, మంచినీటి సరఫరా,టాయిలెట్స్, లైటింగ్ ఫర్నిచర్ ఇంజనీరింగ్, సానిటేషన్‌సంబంధిత ఏర్పాట్లు చేయా లన్నారు. కంటి వెలుగు శిబిరం నిర్వ హించే వేదిక వివరాల ప్రచార సామగ్రి సిద్ధం చేసుకొని ముందుగానే ఆయా డివిజన్లో జరిగే కంటివెలుగు శిబిరం వివరాలు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ముఖ్యంగా మెప్మా సిబ్బంది, మహిళ గ్రూప్ సభ్యులచే చేయాలన్నారు.

ఈ సమీక్షలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈ కృష్ణరావు, సీఎం హెచ్ఓ జ్ఞానేశ్వర్, సెక్రెటరీ విజయలక్ష్మి, ఎంహెచ్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగ అర్హత సాధించలేదని యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-ఐనవోలు

పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ అర్హత పరీక్షలో విజయం సాధించలేదని జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు క్రిమి సంహారక మందుసేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలం సింగారం గ్రామానికి చెందిన జక్కుల రాజుకమల్ (23) అనే యువకుడు కానిస్టేబుల్ పరీక్షలో క్వాలిఫై కాలేదు. దీంతో ఏమి సాధించలేననే నిరాశకులోనై మానసికంగా కృంగిపోయాడు. కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో తప్పుడు ప్రశ్నలకు 7 మార్కులు అభ్యర్థులకు కలిపితే ఉద్యోగ అర్హతసాధించేవాడు. ప్రభుత్వం మార్కులు కలిపే విషయంపై స్పష్టతనివ్వడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రిలిమ్స్ రాత పరీక్షలో క్వాలిఫై కావడానికి మూడు మార్కులుతక్కువ రావడంతో అర్హత సాధించలేక పోయాననిపురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం మార్కులు కలిపితే అర్హతసాధిస్తానని ఆశగాఎదురు చూసినట్లు స్థానికులు తెలిపారు. ఈవెంట్స్ పూర్తయినా ప్రభుత్వం నుంచి ప్రకటన రాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

ఎంజేబీపీ గురుకులంలో కానరాని పరిశుభ్రత



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడే చెత్త దర్శనమిస్తుంది. మిగిలిపోయిన కూరగాయల వ్యర్థాలను ప్రాంగణంలోనే పడవేస్తుండడంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీనికి తోడు విద్యార్థులు నిద్రించే గదులలో కిటికీలకు తలుపులు లేక గన్ని సంచులు కట్టడంతో రాత్రి వేళల్లో విద్యార్థులు చలికి వణుకుతున్నారు. మరుగుదొడ్లకు తలుపులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రంలోని ఎంజెబిపి గురుకుల పాఠశాలలో 440 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా. మంగపేట ఎంజేబీపీ పాఠశాల మరమ్మతు చేస్తుండడంతో అక్కడి నుండి 240 మంది విద్యార్థులకుగాను 220 మంది విద్యార్థులు ఈ పాఠశాలలోనే చదువుతున్నారు. 660 మంది విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో అరకొరవసతులతోవిద్యార్థులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గురుకులంలో కానరాని స్వచ్ఛత

విద్యార్థులకు భోజనం తయారు చేయగా మిగిలిన కూరగాయల వ్యర్థాలను ప్రాంగణంలోనే పారవేస్తుండడంతో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. తరగతి గదులలో ఏర్పాటుచేసిన డస్ట్‌బిన్ నిండిపోయి చెత్తతో దర్శనమిస్తుంది. విద్యార్థులు పడుకునే గదుల కిటికీలకు తలుపులు లేకపోవడంతో గన్నీ సంచులు ఏర్పాటు చేయగా రాత్రి వేళల్లో విద్యార్థులు చలితో వణుకుతున్నారు. మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పాఠశాల యజమాన్యం స్పందించి పాఠశాల ప్రాంగణంలో చెత్తాచెదారం లేకుండా చూడాలని, విద్యార్థు లకు మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

నవతెలంగాణ-గణపవరం
మండలంలోని చెల్పూర్ శివారు పాపయ్యపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ స్వామి వేణుగోపాల స్వామి దేవాలయానికి. టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు గారి ఆధ్వర్యంలో శనివారం రూ.50 వేలు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి శ్రీనివాసరావు. దుగ్గిశెట్టి పున్నం. టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు. ఊర నవీన్ రావు .ప్రధాన కార్యదర్శి జక్కం తిరుపతి గౌడ్, కోశాధికారి రాజేశ్వరరావు, సభ్యులు. రాజేందర్ గౌడ్, భద్రయ్యగౌడ్, పొనగంటి సతీష్, నవీన్ రెడ్డి రవీందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, కిరణ్, దేవారాజు మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

13న నర్సంపేటలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నర్సంపేట
గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 13న రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు గోక వినోద్ బాబు తెలిపారు. పట్టణంలోని శాంతి వనంలో శనివారం వన ప్రేమి గోక రామస్వామి,గోక స్వప్నలతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోక వినోద్ బాబు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో సంస్కృతి సాంప్రదాయాలు అద్దం పట్టేలా మినీ స్టేడియంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టీయూపీఎస్ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా 2023 కాల మానిని శనివారం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి హనుమకొండ మేన శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేన శ్రీను మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియా డారు. పద్మశాలి కుల బంధువులకోసం వారి సంక్షేమం కొరకు తన వంతు కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మార్గం ధర్మాదేవ్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండబత్తుల రాజమౌళి, ఆడెపు నాగరాజు, బింగి సురేష్,శేషగిరి, సంయుక్త కార్యదర్శులు గుర్రపు రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల తో మిర్చి కొనుగోలు



నవతెలంగాణ-చెన్నారావుపేట
మహిళా సంఘాల ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు త్వరలోనే నిర్వహించి గ్రేడింగ్ ప్రామాణిక ధరలను రైతుల కల్లాలలో నే ధర నిర్వహిస్తామని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోట్టే శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో, ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయం లో కర్దూరి హైమ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రేన్ మార్కెట్లో ఉన్న ఐదు రోజుల సరాసరి ధరను లెక్కించి ధరలు నిర్ణయిస్తారని, తేజ కు సంబంధించిన మిర్చి రకాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారని, కాంటాలు అయినా వారం రోజుల్లో ప్రాజెక్టు ద్వారా డబ్బు చెల్లించడం జరుగుతుందని, రైతులు ప్రామాణికత కచ్చితంగా పాటించడం ద్వారా మరింత మంది కొనుగోలుదారులను రైతు ముంగిటకు తీసుకురావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ మాట్లాడుతూ, మిర్చి తెంపే సందర్భంలోనే కొన్ని పద్ధతులను పాటిస్తే మంచి గ్రేడింగ్ను తీసుకురావచ్చని, బస్తాల్లో నింపే సందర్భంలో నీటిని కలపడం ద్వారా ధరను మరియు నాణ్యతను కోల్పోవాల్సి వస్తుందని, తెల్లవారు సమయంలో నింపడం మంచి పద్ధతి అని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తే, ధరల విషయంలో డిమాండ్ చేయడమే కాకుండా శీతాల గిడ్డంగులో నిలువ చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్, బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిత, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, ఏపీవో పరమాత్మ సిసిలు కట్టయ్య, వెంకటేశ్వర్లు, మంజుల, సుజాత, రజిత ఉమా, గ్రామాల వివో ప్రతినిధులు, వివోఏ లు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐలో ఉద్యోగ నియమాకాలు

నవతెలంగాణ-సుబేదారి
వరంగల్ ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో మొబైల్ వెటర్నరీ క్లినిక్స్ డాక్టర్స్,పారావేట్‌ఉద్యోగాల కొరకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజరు పి. శివకుమార్ తెలిపారు.సుబేదారి లోని వారి కార్యలయంలో ఆయన ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ, అభ్యర్థులు వెటర్నరీ సైన్సు, అనిమల్ హస్బెండరీ లో బ్యాచిలర్ డిగ్రీ ఉండాలని,పారావేట్ కు డిప్లొమా ఇన్ వెటర్నరీ సైన్స్ ఉండాలి. సున్న నుంచి సంవత్సరం కాలం అనుభవం ఉండాలని, రిటైర్డ్ వారికి కూడా అవకాశం కలదు. తెలంగాణలోని ఏ జిల్లాలోనైనా పని చేయగల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ నెల10,11తేదీ లలో ఈ ఎమ్ ఆర్ ఐ ,జీ హెచ్ ఎస్ గుండ్లపోచంపల్లి, మేడ్చెల్ రోడ్, మేడ్చెల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్.లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు హాజరవ్వాలి.ఇతర సమాచారం కోసం 7995061581 కు సంప్రదించవచ్చు అని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో బహుజనులపై కపట ప్రేమ

నవతెలంగాణ-ఆత్మకూర్
బహుజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కపట ప్రేమను ప్రదర్శిస్తు తీరని అన్యాయం చేస్తుందని కాంగ్రెస్ పరకాల నియోజికవర్గ బీసీ సెల్ కన్వీనర్ బయ్యా తిరుపతి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఎన్నికల ముందు బహుజనులందరికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పథకాల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో నిరుపేదలు డబుల్ బెడ్ రూములు ఇస్తామని 5 సంవత్సరాల క్రితం ఆడంబరంగా శిలాఫలకం వేశారు తప్ప ఇప్పటివరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. దళితులందరికి దళిత బంధు పథకం తో పాటు ఇంటి స్థలం,5 లక్షల పథకం కింద డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూమ్ పథకలు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో అందించిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేస్తూ చెతన్యవంతుగా చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణుల పై ఉందని అన్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ కు పునాదులు బీటలు పారుతున్నాయని నియోజకవర్గంలో అందరు ఐక్యంగా రాజీలేని పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండెబోయిన శ్యామ్,బిక్షపతి,బయ్యా కుమారస్వామి,అలువాల రవి,చిమ్మని దేవరాజ్,తనుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెట్టు సురేందర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జాతీయ బిసి సంక్షేమ సంఘం హనుమకొండ 7 వ డివిజన్ అధ్యక్షుడిగా మెట్టు సురేందర్ (మున్నూరుకాపు జిల్లా ప్రధాన కార్యదర్శి) గారిని నియమించడం జరిగింది, ఈ నియామకానికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్‌యాదవ్ గారు,కార్యదర్శి పాతరబోయిన విజయ్ యాదవ్ గారు కృషి చేసారు.7 వ డివిజన్ విశ్వబ్రాహ్మణ కార్యదర్శి పూలగంధం రాజారామ్ పాల్గొన్నారు. గత 25 సంవత్సరాలనుండి సమాజ సేవ చేస్తున్న సురేందర్ గార్ని బీసీ జాతీయ సంక్షేమ సంఘం శ్యామ్ యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భూ నిర్వాసితులకు ప్యాకేజీ పకడ్బందీగా అందేలా చర్యలు




నవతెలంగాణ-భూపాలపల్లి
జిల్లాలో అర్హులైన భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి మండలం గడ్డిగానిపల్లి గ్రామంలో సింగరేణి చేపట్టిన భూ సేకరణ గ్రామ సభ కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2015 నుంచి పెండింగ్ లో ఉన్న గడ్డిగాని పల్లి ప్రాంత ప్రజల సమస్య పరిష్కారం అవుతున్నా యని అన్నారు. గడ్డిగాని పల్లి గ్రామంలో సర్వే నిర్వహించి భూ నిర్వాసితులను గుర్తిస్తామని, ప్రతి అర్హులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందిస్తామని తెలిపారు.గ్రామంలో సేకరించే నివాస ప్రాంతాల భూములకు, వ్యవసాయ భూమి విలువ చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఇండ్లు, చెట్లు, బోర్లు, ఇతర నిర్మాణాలకు సైతం నష్టం పరిహారం అందిస్తామని వివరించారు. గ్రామంలో రెండు నెలల్లో సర్వే పూర్తి చేసి గ్రామ సభ నిర్వహించి గుర్తించిన అర్హుల వివరాలు, వారికి వచ్చే పరిహారం వివరాలు తెలియజేస్తామని అన్నారు. గ్రామం నుంచి తరలించాల్సిన ప్రతి పి.డి.ఎఫ్ కుటుంబానికి 7.5 లక్షల పరిహారం అందిస్తామని, జిల్లాలో వైద్య కళాశాల పక్కన ఉన్న స్థలంలో ఆర్‌ఆర్ కాలనీ నిర్మిస్తామని పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి కుటుంబానికి భూమి కేటాయించి, అవసరమైన మౌలిక వసతులైన త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సిసి రోడ్లు, అంగన్వాడి, కమ్యూనిటీ హాల్, దేవాలయం, పాఠశాల నిర్మాణాం పూర్తి చేసి తరలిస్తామని తెలిపారు. గ్రామ తరలింపు ప్రక్రియ 1.5 సంవత్సరాల కాలంలో పనులు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. మల్హర్ రావు మండలం, తాడిచర్ల గ్రామంలో భూ నిర్వాసితుల సమస్య చాలా కాలంగా పెండింగ్ ఉందని, అక్కడ సమస్య పరిష్కారం చేసి 230 కుటుంబాల తరలింపు ప్రక్రియ చేపట్టామని కాలనీ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఘనపూర్ మండలం చేల్పూరు గ్రామంలో ఉన్న సమస్య సైతం పరిష్కారం అవుతుందని కలెక్టర్ తెలిపారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ కారణంగా సమస్య పరిష్కారం జరిగిందని తెలిపారు. సింగరేణి, జెన్ కో భూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పని చేస్తారని, ఆయన కషి ఫలితంగా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాన్ని 1.5 సంవత్సరాలలో ఆర్ అండ్ ఆర్ కాలనీ పనులు పూర్తి చేసి గ్రామస్థులను తరలించాలని అధికారులకు సూచించారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల పర్యావరణ ఇబ్బందులు ఎదురవుతున్న గ్రామాల్లో భూ సేకరణ కింద ఎంపిక చేసామని , ప్రతి అర్హుడికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో అధిక శాతం ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు ఉన్నారని, వీరికి భవిష్యత్తులో ఉపాధి కల్పించే విధంగా కార్పొరేషన్ రుణాలు, ఇతర పథకాల అమలులో ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. గడ్డిగానిపల్లిని 134 సర్వే నంబర్ లో గల 1000క్వార్టర్స్ దగ్గర మెడికల్ కాలేజ్ వెనకాల తరలిస్తామని హామీ ఇచ్చారు, ఆర్ అండ్ ఆర్ సైట్ అర్ అండ్ అర్ కమిషన్ కు పర్మిషన్ కు పంపించడం జరిగిందని చెప్పారు, రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇస్తూ, 18 సంవత్సరాలు నిండి పెళ్లి గాని ప్రతి ఒక్కరికీ అర్ అండ్ అర్ ప్యాకేజీ మరియు గ్రామాన్ని తరలించడానికి అన్ని వేళలా సహకరిస్తూ , సింగరేణి సి అండ్ ఎండీ గారితో మాట్లాడి గ్రామానికి కావలసిన డబ్బులు త్వరగా ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,సింగరేణి జి ఎం శ్రీనివాస్ రావు, భూపాలపల్లి ఎం అర్ ఓ మహ్మద్ ఈక్బాల్ , మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకట రాణి సిద్దు , వైస్ చైర్మన్ కొత్త హరిబాబు , పి ఏ సి ఎస్ చైర్మన్ సంపత్ గారు, గులాం హాఫ్జల్, పిఏ సిఎస్ డైరెక్టర్ బెడ్డల పోచయ్య, భూ నిర్వాసిత కమిటీ సెగ్గం రాజ సమ్మయ్య , జాడి కుమార్ , సెగ్గం రామయ్య, సెగ్గం లింగమూర్తి, జనగాం ప్రభుదాస్, జనగాం ప్రసాద్ ,కొత్తపల్లి సుధాకర్, బౌతు రమేష్, రాజేష్, సురేందర్, ఓంకార్, జాడి అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'నవతెలంగాణ' పత్రిక



వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ

నవతెలంగాణ-వర్ధన్నపేట
ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిజమేనా జర్నలిస్టు అని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ అన్నారు. శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ను చైర్పర్సన్ ఆంగోత్ అరుణ, కమిషనర్ గోడిసెల రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ నరసింహ స్వామి, గైనకాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా నవతెలంగాణ దినపత్రిక తమ వంతు పాత్రను పోషించడం అభినందనీయమన్నారు. నిజాన్నినిర్భయంగా రాయడంలో 'నవ తెలంగాణ' ముందుంటుందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న పత్రిక అన్నారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచిజరగాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ గోక శ్రవణ్‌కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కాసర్ల అయిలయ్య, జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, డీఈవోలు భరత్‌రాజ్, సరిత, నాయకులు బిక్షపతి సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీ, కంప్యూటర్, కుర్చీలు బహుకరణ

నవతెలంగాణ-శాయంపేట


మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ శనివారం స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి సమక్షంలో స్మార్ట్ టీవీ, కంప్యూటర్, స్పీకర్, టేబుల్స్ కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముక్క రమేష్ కుమారుడు శ్రీనివాస్ స్వచ్ఛంద సభ్యుడు కావడంతో పాఠశాలకు సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అవసరాలు, డిజిటలైజేషన్లో భాగంగా సామాగ్రి అందించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు వచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. విద్యార్థులు కూడా శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌ను సర్పంచ్ హెచ్ఎం దేవునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయ బందం అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరేశలింగం, క్రు ఆదిరెడ్డి, సురేంద్రచారి, కొమురయ్య, మల్లేశం పాల్గొన్నారు.

ఆధార్ ఆపరేటర్ నియామకం

నవతెలంగాణ-ఎల్కతుర్తి
హన్మకొండ డీఈవో అబ్దుల్ హై ఆదేశాల మేరకు ,ఎల్కతుర్తి ఎంఆర్‌సీ లో, ఆధార్ ఆపరేటర్ గా ఇ.రాజ్‌కుమార్‌ను నియమించినట్లు ఎంఈవో ఈసరీ రవిందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నమోదు చేయటం తోపాటుగా ఆధార్ లో తప్పులు ఉంటే సరి చేయటం అతని విధి అని తెలిపారు. ఇతర వివరాలు కు ఆధార్ ఆపరేటర్ ఈ. రాజ్ కుమార్ సెల్.9959533796 సంప్రదించాలన్నారు.

విద్యుత్ వైర్ల కింద చెట్ల తొలగింపు

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద దళిత కాలనీలో శాయంపేటకు వెళ్లే రోడ్డు వెంబడి విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను ఏఈ రాజ్ కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది తొలగించారు. ట్రాన్స్కో జరదేఖో అనే కథనాన్ని నవ తెలంగాణలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏ ఈ రాజ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్, విద్యుత్ సిబ్బందితో కలిసి శనివారం విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను జెసిబితో తొలగించారు. వైర్లకు అల్లుకున్న తీగలను తొలగించారు. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించారు. ఎట్టకేలకు దళిత కాలనీకి విద్యుత్ సరఫరా జరగడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల లను స్థానిక ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థు లు పూర్తిస్థా యి లో హాజరుకాకపోవడం, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపో వడం పట్ల ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని ఆదేశించారు. అనంతరం ఊరు-మనబడి ప్రణాళికలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించి అసంతప్తి వ్యక్తం చేస్తూ వెంటనే పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. పాఠశాలలో పారిశుధ్యం, మంచినీటి వసతులు, మరుగుదొడ్లు, పరిశీలించి అసంతప్తివ్యక్తంచేస్తూ మళ్లీ నెల రోజుల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అప్పటివరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూస రమఅశోక్, సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మ ణ్, మాజీ సర్పంచ్ పోతురాజు కట్టయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దా సరి రమేష్,ఉప్పువెంకటేశ్వర్లు, తాళ్లపల్లి కమలాకర్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట
ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యానికేసించే విద్యార్థులు చదువులతో పాటు సామాజిక అవగాహన కలిగి ఉండాలని సోషల్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటిపాముల రమేష్ అన్నారు. శనివారం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ స సోషల్ స్టడీస్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన వరంగల్ జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలలో 110 ప్ర భుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలు నుండి 250 మంది విద్యార్థులు పాల్గొ న్నట్లు నిర్వాహకులు జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి తెలిపారు. ప్రతిభ పాటవ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వరంగల్ మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, ఏఎంఓ సారయ్య ప్లాటినం స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధాన స్థలం చేశారు. జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి తేజవతి దివ్య (కస్తూర్బా పాఠశాల రాయపర్తి), ద్వితీయ బహుమతి ఎం అంజలి (కేజీబీవీ చెన్నారావుపేట), తతీయ బహుమతి డి.కార్తీక్ జడ్పీహెచ్ ఎస్ చింత నెక్కొండలు నిలిచారు.ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి బి. సిద్దార్థ టిఎస్ఎంఎస్ నెక్కొండ, ద్వితీయ బహుమతి సిహెచ్.వరుణ్ జెడ్పీహెచ్ఎస్ మేడపల్లి, తతీయ బహుమతి కె బ్రాహ్మణి టిఎస్ఎంఎస్ అమీనాబాద్, కే.సౌమ్య టిఎస్ఎంఎస్ బుధరావుపేట, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల విభాగంలో ప్రథ మ బహుమతి బి.శ్రావణి విస్‌డమ్ హై స్కూల్ రంగ శాయిపేట, గీతాంజలి డిజి స్కూల్ నర్సంపేటలు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్
వరంగల్ మండల ఎంఈఓ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ జీవో బుక్ ఎంఈఓ విజయ్ కుమార్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బద్దం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు కుమారస్వామి, సమ్మక్క, కోశాధికారి సుజన్‌ప్రసాద్, మండల బాధ్యులు కే రమేష్, డాక్టర్ వేణుమాధవ్, వి నరసింహారావు, బి శ్రీనివాస్, బి మహేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలు స్వాధీనం

నవతెలంగాణ-శాయంపేట
శాయంపేటలోని మచ్చర్లయ్య గుట్ట వద్ద రాత్రి వేళల్లో అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రిప్పర్, జెసిబిని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించినట్లు మైనింగ్ ఏడి రవీందర్ తెలిపారు. శాయంపేట గుట్ట వద్ద రాత్రి వేళల్లో మొరం పెద్ద మొత్తంలో తరలిస్తున్నారని ఫిర్యాదు మేరకు మైనింగ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ట్రిప్పర్, జెసిబిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. మొరం తోడిన ప్రదేశంలో జాయింట్ సర్వే చేయించి పెనాల్టీ విధిస్తామన్నారు.



గోవిందా నామస్మరణతో మార్మోగుతున్న ఆత్మకూరు

నవతెలంగాణ-ఆత్మకూర్
ధనుర్మాస పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు వేదపండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో నిర్వహించారు.శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని అతి ప్రాచీన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉదయం 4 గంటల నుండి 7 గంటలవరకు పంచామతాలతో అభిషేకాలను నిర్వహించారు. భక్త భజన మండలి భక్తులు,వెంకటేశ్వర స్వామీ మాలధారణ దీక్షాపరులు గోవిందా నామస్మరణతో నగర సంకీతనను నిర్వహించారు. వాడ వాడల తిరుగుతున్న వెంకటేశ్వరా స్వామి భక్త బందానికి ప్రజలు భక్తి భావంతో పూలు పండ్లు సమర్పించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ సత్య నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరమ్ పర్వతగిరి రాజు,జిల్లా నాయకులు పరికిరాల వాసు, మునుకుంట్ల సతీష్,పాపని రవీందర్, పెరుమాండ్ల బిక్షపతి,జన్నారపు దిలీప్, ఆత్మకూర్ సతీష్, వైనాల రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం

నవతెలంగాణ-ఐనవోలు
శ్రీ మల్లికార్జున స్వామి 2023 జాతర బ్రహ్మోత్సవాలకు మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలంలో జరిగే మల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు కి టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో గర్మిలపెల్లి ఎంపీటీసీ బిరం మౌనిక దేవేందర్ రెడ్డి, నందనం బ్యాంకు డైరెక్టర్ మెట్ చిరంజీవి, పంతిని ఉపసర్పంచ్ బండి మహేందర్, సమ్మెట మహేందర్, కొత్తూరి సునిల్, మొహమ్మద్ రహీమ్ పాషా, బరిగేలా భాస్కర్, బరిగేలా భరత్,యాకర సాంబయ్య పాల్గొన్నారు.

గుండెపోటుతో వార్డు సభ్యురాలు మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట
మండల పరిధిలోని వాయిల్ తండా గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు బానోతు వీరమ్మ గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల నాయకుడు భూక్య లింగం నాయక్ ,పార్థివ దేహానికి పూలమాలవేసి మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కంది కష్ణ రెడ్డి , ఎంపీపీ బాదావత్ విజేందర్, జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ ,బాపూనగర్ సర్పంచ్ మెగ్య ,గ్రామ నాయకులు కిషన్ ,బాలు ,రవి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ : విజయమ్మ

నవతెలంగాణ-ములుగు

ఓపెన్‌టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలు తీసుకునే వారికోసం ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రత్యేక ప్రక్రియను నిర్వహించనున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ పివి.శ్రీహరి తెలియజేసినట్లు ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్నెమ్ విజయమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు పరిసర ప్రాంతంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రవేశాలు తీసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ శిరుప సతీష్ కుమార్‌ను 9948427050 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రామప్ప అభివృద్ధి

రైతులు, దళితులు, గిరిజనులను మోసం చేసిన కేసీఆర్‌కు బుద్ధి చెప్తాం - ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు తీసుకురావడంతో పాటు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వమే నిధులను ఇస్తోందని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. ములుగు నియోజకవర్గం పాలక్‌గా ఎంపికైన తర్వాత మొదటిసారి శనివారం రామప్పకు వచ్చిన ఎంపీ బాపురావుకు బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్లాల్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు సాదరంగా స్వాగతంపలికారు. రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలు గ్రామాలలో పర్యటించి బూత్ కమిటీ నాయకులు కార్యకర్తల నుంచి క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. కుటుంబ పాలనతో అవినీతికి పాల్పడిన కెసిఆర్ నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులను మాయమాటలతో మోసం చేశారని ఆరోపించారు. యునెస్కో గుర్తింపు తర్వాత ప్రపంచ దేశాల పర్యాటకులు రామప్ప శిల్ప సౌందర్యానికి ముగ్ధులవుతుంటే ఒక్కసారి కూడా రామప్పను సందర్శించని కేసీఆర్ భారాస పేరుతో దేశ రాజకీయాల్లో వెలగబెట్టేది ఏమీ లేదన్నారు.ములుగు నియోజకవర్గంలో భాజపా జెండా ఎగురవేసే వరకు ఈ ప్రాంతంలో నిత్యం పర్యటిస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్క ర్ రెడ్డి, ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ములుగు అసెం బ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బిజెపి సీనియర్ నాయకులు కారు పోతుల యాదగిరి గౌడ్, ఆదిలాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ గడ్డం నంది రెడ్డి, సీనియర్ నాయకులు పత్తి నాగేశ్వర్ రావు, వీరస్వామి, శ్రీధర్, కృపాన్వేష్, సోనా సింగ్, దర్శనం, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





కేసీఆర్‌కు బుద్ధి చెప్తాం...

తెలంగాణలో రైతులను, దళితులను, గిరిజనులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగిన గుణపాఠం తప్పదని బిజెపి ములుగు నియోజకవర్గ పాలక్ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ములుగు నియోజకవర్గ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశాన్ని నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం అధ్యక్షతన శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ పాలక్,ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాబూరావు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథి ఎంపీ సోయం బాబురావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తా అని చెప్పి మాట తప్పిన కెసిఆర్‌కు రైతులు తగిన బుద్ధి చెప్తారని,దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని దళిత జాతిని మోసం చేసిన దళిత ద్రోహి కేసీఆర్ అని అన్నారు. బంగారు తెలంగాణ ఏర్పాటు చేస్తానని చెప్పి, అప్పుల తెలంగాణ చేసిన ఘనుడు కేసీఆర్ అని, నాలుగు లక్షల కోట్ల అప్పులపాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని శ్రీలంక తరహాలో తయారు చేశారని, గిరిజన పోడు రైతులకు పట్టాలు ఇస్తానని చెప్పి, సర్వేల పేరుతో పబ్బం గడుపుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ ములుగు గడ్డ నుండి హెచ్చరిస్తున్నాం, గిరిజన పోడు రైతులకు పట్టాలు ఇవ్వకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని, ఏటూనాగారం ఐటీడీఏని సైతం పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజనులతో ముట్టడి స్తామని హెచ్చరించారు.నాస్తికవాదం పేరుతో నరేష్ వంటి నాస్తికులు హిందూ దేవతలను కించపరిస్తే ఊరుకునేది లేదని ప్రజాక్షేత్రంలో వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఇన్చార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గాజుల కృష్ణ, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, గిరిజన మోర్చా పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, నియోజకవర్గం నాయకులు భూక్యా జవహర్ లాల్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు,జిల్లానాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, కొండూరు నరేష్, శీలమంతరావు రవీంద్ర చారి, చల్లూరి మహేందర్,దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, శివగాని స్వప్న, పోడెం రవీందర్, జినుకల క్రిష్ణాకర్ రావు, చందా జ్యోతి, మహమ్మద్ యాకుబ్ పాషా, కొత్త సురేందర్, రాయకండి పరమేష్, ఇమ్మడి రాకేష్ యాదవ్, మద్దిలేని తేజ రాజ్, లోడ శ్రీనివాస్, కావేరి సంతోష్,సీనియర్ నాయకులు పోరిక ఉత్తమ్ కుమార్, గాదం దేవేందర్, ములుగు జిల్లా సోషల్ మీడియా టీం నుంచి కందాడి సంతోష్ రెడ్డి, దాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

కలెక్టర్ ఎస్. క్రిష్ణఆదిత్య



నవతెలంగాణ-ములుగు

ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో, తెలంగాణ క్రీడ మైదానం, తంగెళ్ల స్టేడియంలో జిల్లా స్థాయి ఉద్యోగుల, పాత్రికేయులకు షెటిల్, క్యారం బోర్డు, చెస్, తగ్ ఆఫ్ వార్, రన్నింగ్ 200 మీటర్స్, లాంగ్ జంప్, షాట్‌పుట్, వాలీబాల్, జావిలిన్‌త్రో వంటి ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు విధులలో నిమగ్నమై మానసిక ప్రశాంతతను కోల్పోయిన సమయంలో ఇలాంటి ఆటల పోటీలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగులు ఇలాంటి ఆటల పోటీల కార్యక్రమాలలో పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, డిఆర్ఓ కే.రమాదేవి, జిల్లా వైద్యాధికారి ఏ.అప్పయ్య, జిల్లా యువజన సర్వీసులు క్రీడల అధికారి పి.వెంకటరమణ చారి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయా శాఖల సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే రిక్రూట్‌మెంట్ నిర్వహించాలి

వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులకు నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందని వెంటనే పాత పద్ధతిలోనే రిక్రూట్మెంట్ నిర్వహణ చేయాలని డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్‌కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవిలు మాట్లాడుతూ పోలీస్ అభ్యర్థులకు పాత పద్ధతిలోనే రిక్రూట్‌మెంట్ నిర్వహించి, న్యాయం చేయాలని అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలను సరిచేసి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రశ్నాపత్రంలో తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు అభ్యర్థులందరికీ ఏడు మార్కులు కలపాలని, ఈవెంట్స్‌లలో అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని గతానికి విరుద్ధంగా ఈవెంట్స్ నిర్వహించడం సరైంది కాదని, ఈ విధంగా ఈవెంట్స్ నిర్వహించడం వల్ల పోలీస్ ఉద్యోగాల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న అనేక మంది అర్హులైన అభ్యర్థుల అడియాశలు అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం వారికి తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఇప్పటికే అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సరైంది పద్ధతి కాదని, వెంటనే స్పందించి పాత పద్ధతి ఆధారంగా అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని, లేనియెడలను పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, నాయక్, రాకేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పవన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎంపీటీసీ పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగం కిష్టయ్య కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ పరామర్శించారు.మృతుని కుటుంబానికి ఎంపిటిసి మాధవి కుమార్, చాపల కనకరాజు రాగం నారాయణ, గ్రామ శాఖ తరపున 75 కిలోల బియ్యాన్ని తమ వంతు సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాపల రవి, కాటుక పరుశరాములు, ఏడవ వార్డు సభ్యులు రాగం నాగయ్య, పాల సంఘం డైరెక్టర్లు రాగం గణేష, దేగల యాదగిరి, మాజీ సర్పంచులు ముమ్మాడి లలితా రాంబ్రహ్మం, చౌదర్పల్లి విజయభాస్కర్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సురేష్, నాయకులు దేగల రాజు, చాపల కుమార్, బడికే చంద్రం, బడికే మల్లేశం, చాపల వెంకట్, రాగం ప్రవీణ్, చావల వినయ్, చుక్క నరసయ్య, కడకంచి భాను, రాగం జితేందర్, చౌదర్పల్లి రవి, చాపల అనిల్, గంగుల అబ్బ సాయిలు, మరి కుక్కల రాములు, చాపల నరసయ్య గంట నరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి పరామర్శ...



మండల కేంద్రానికి చెందిన లెల్లెల సత్యనారాయణ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల నర్సయ్య లింగాల గణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, బెజ్జం రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ...



మండల కేంద్రానికి చెందిన లేల్లల సత్యనారాయణ అనారోగ్య కారణంగా శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి, ఉపసర్పంచ్ కవిత-వెంకటేశం, దిశా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల కార్యదర్శి గవ్వల మల్లేశం, యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, ఎడ్ల రాజు, బెజ్జం అశోక్, లింగాల వెంకటేశం, దిల్‌యాకు, ఎదునూరి వెంకటేశం, ఎడ్ల సోమయ్య పాల్గొన్నారు..

స్నేహితుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రానికి చెందిన గంగాధరి సందీప్ రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2010-11 పదవ తరగతికి చెందిన స్నేహితులు వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు రూ.21,200 రూపాయలను శనివారం తన స్నేహితుని ఇంటికి వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బాత్యం సంపత్, గాడిపెల్లి సందీప్, ఉమేష్, అనిల్, విజయ్, సంపత్, నరేష్, అనిల్, విజయ్, నరేష్, అశోక్, అనూష, ఫాతిమా, మధు, ఆమ్జద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై యాసిడ్ దాడి అత్యంత క్రూరమైన నేరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మాధవి

నవతెలంగాణ-ములుగు

మహిళలపై ఆసిడ్, పెట్రోల్ దాడులు అత్యంత కిరాతకమని, క్రూరమైన నేరాలని ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.మాధవి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యచరణలో భాగంగా ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.మాధవి జవహర్ నగర్ లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), మాడల్ స్కూల్ అండ్ కాలేజ్‌లలో వేర్వేరుగా శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలపై ఆసిడ్ దాడులు జరగకుండా విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో, కళాశాలలలో యువత క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా న్యాయ సేవాధికార సంస్థలు అవగాహన సదస్సులు నిర్వహించి, విద్యార్థి, విద్యార్థినులను చైతన్య పరుస్తున్నాయని తెలిపారు. యాసిడ్ దాడి ప్రభావం, బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల రీత్యా న్యాయ సేవాధికార సంస్థలు వైద్య సేవల కోసం సుమారు రూ.3,00,000 నుండి 8,00,000 వరకు యాసిడ్ దాడి బాధితులకు నష్ట పరిహారం క్రింద అందిస్తామని తెలిపారు. యాసిడ్ దాడి బాధితుల ఆరోగ్యం పట్ల మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా సహాయపడతాయన్నారు.బాధితులకు నష్టపరిహారం, మెరుగైన వైద్య చికిత్సల విషయంలోన్యాయసేవా సంస్థలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చును అని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థల విధి, విధానాలు, ఉచిత న్యాయ సహాయం, బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006 మొదలైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండి, మీమీ చుట్టుపక్కల వారికి కూడా చట్టాల పట్ల జ్ఞానాన్ని పెంపొందించేలా సహాయపడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందించే ఆహారాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, వారికి భవిష్యత్తులో ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించేందుకు కృషి చేయాలని సిబ్బందిని కోరారు. బాలలు పరీక్షల సమయం కావున ఒక లక్ష్యంతో అత్యధిక మార్కులు సంపాదించి మంచి కెరియర్ ఎంపిక చేసుకొని ఉత్తమ జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. అందుకు వివిధ శాఖల ద్వారా బాలలకు అందుతున్నటువంటి సేవలను చేసుకోవాలని బాలబాలికలకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరొక అతిథి బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ వి.వసుధ మాట్లాడుతూ బాలలు యుక్త వయసులో చేసే తప్పుల వల్ల జీవిత కాలంలో పెద్ద ప్రమాదాలకు, శిక్షలకు గురవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు బి.చంద్రయ్య, న్యాయవాది రాజేందర్, సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ ఏ.మధు, డిసిపిఓ జే.ఓంకార్, కేజీబీవీ, మోడల్ స్కూల్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సుమారు 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.



317 జీవోను సవరించాలి

ఎస్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్



నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల ఆశనిపాతంగా మారి, ఉపాధ్యాయ ఉద్యోగుల స్థానికతను దెబ్బతీసే విధంగా ఉన్న 317 జీవోను సవరించి ఉపాధ్యాయ ఉద్యోగులను స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని ఎస్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్ కోరారు. 317 జీవో వల్ల బదిలీ కాబడి నేటికీ ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా శనివారం భోజన విరామ సమయంలో జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులను వారి వారి సొంత జిల్లాలకు పంపే విధంగా కార్యక్రమాన్ని రూపొందించి బదిలీలు చేపట్టాలని ఆయన కోరారు. 317 జీవో వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాలు విచ్ఛిన్నమై భార్యాభర్తలు, పిల్లలు తలా ఒకచోట నివాస ఉండేలా పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బదిలీలు చేపట్టి వారి కుటుంబాలను కలిపే విధంగా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్టియు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థినిలకు డ్రెస్సుల పంపిణీ



నవతెలంగాణ-జనగామ

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచలో చదివే విద్యార్థినిల అందరికి లక్ష రూపాయలు విలువ చేసే డ్రెస్సులను జనగామ వైట్ అండ్ వైట్, అయ్యప్ప టెక్స్ టైల్స్ అధినేత గజ్జి మధు అందజేశారు. శనివారం కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆఫ్జాల్ సమక్షంలో విద్యార్థినిలకు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి బైరి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులు ఈ డ్రెస్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ అనేక సంవత్సరాలనుండి సేవా కార్యక్రమాలు చేస్తున్న గజ్జి మధుని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, లైబ్రేరియన్ రంగన్న, కళాశాల అభివృద్ధి కమిటీ మెంబెర్స్ పబ్బ నాగేశ్వర్ రావు, జైన్ వెంకటరమణ, పెండేల శ్రీనివాస్ (టిఎన్‌జిఓ జనగాం జిల్లా కార్యదర్శి), కళాశాల అధ్యాపకుల బృందం మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గజ్జి మధు గారికి కతజ్ఞతలు తెలిపారు.



పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చిన్నగూడూరు

కురవి పోలీస్ స్టేషన్ శివారు పరిధిలో ఇటీవల గ్రానైట్ లారీ ప్రమాదంలో మంగోళీగూడెం గ్రామానికి చెందిన ముగ్గురి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు, క్షతగాత్రులకు రూ.5 లక్షల రూపాయలను గ్రానైట్ క్వారీ ఓనర్, లారీ ఓనర్ ఆర్థిక సాయం వెంటనే అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ బృందం బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు.ఈసందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లారీ డ్రైవర్‌కు లైసెన్స్ లేకపోవడం క్వారీ యజమానులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం మూలంగానే పెద్ద పెద్ద బండ రాళ్లు లారీపై నుండి జారీ పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టుగా నిర్ధారణ అయిందన్నారు. ఇప్పటి వరకు మృతులకు ఎలాంటి సహాయం చేయకపోవడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. అధికార పార్టీ అండదండలు ఉండడం మూలంగానే లారీ, క్వారీ యజమానులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పోలీస్ శాఖ ఎఫ్ఐఆర్ చేసి చేతులు దులుపుకోవడం అనేది పేద కుటుంబాలకు అన్యాయం చేయడమేనని అన్నారు. మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలు పరామర్శల పేరుతో కపట ప్రేమ చూపించి కేసును పక్కదోవ పట్టించడం ఓనర్స్‌కు వత్తాసుగా ఉండటమేంటని ప్రశ్నించారు. మైనింగ్, ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా జరిగిన తప్పిదాల వలన భారీ నష్టం జరిగిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి మృతి చెందిన వాళ్ల భార్యలకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో బాధితులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు తురక రమేష్, బుర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలు సాధించాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల లక్ష్యాలు జిల్లా కలెక్టర్ తహశీల్దార్ లు, ఎంపీడీఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన క్రీడా ప్రాంగణాలు లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సందర్శించాలని, కనీసం కుంట భూమి ఉన్న క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 702 క్రీడా ప్రాంగణాలుకు గాను 661 పూర్తి కాగా 41 క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాల్సి ఉందని, గూడూరు మండలం ప్రగతి సాధించాలన్నారు. అలాగే బృహత్ పల్లె ప్రకృతి వనాలలో80కి గాను 70 గ్రౌండింగ్ కాగా అందులో63 పూర్తి చేయడం జరిగిందని, 7పూర్తి చేయాల్సి ఉండగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనాల గ్రౌండింగ్‌తో పాటు మంజూరుకు కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు అభిలాష అభినవ్, డేవిడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్‌గా దాసరి రమేష్



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్‌గా దాసరి రమేష్ ఎన్నికైనట్లు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ కలమడుగు రాజేందర్, జిల్లా ఇన్చార్జ్ లెక్కల యష్పాల్ రెడ్డిలు శనివారం ప్రకటించారు. జిల్లా కమిటీ గట్టమ దేవాలయం జాకారం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం సమావేశమై జిల్లాలోని ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలుపరిష్కరించడంలో ముందుంటామని ప్రైవేట్ సెక్టార్లలో పనిచేసే ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కమిటీ తీర్మానించారు. ములుగు జిల్లా టిపియు ఎస్జేఏసి చైర్మెన్‌గా నియమించిన రాష్ట్ర చైర్మెన్ కలమడుగు రాజేందర్‌కు జిల్లా ఇంచార్జ్ లెక్కల యష్పాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జిల్లా చైర్మెన్‌గా నియమితులైన దాసరి రమేష్‌ను ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ దాసరి రమేష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రాసమల్ల సురేందర్, జాకారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంద్రత్ దామోదర్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్, పిఎసిఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, వార్డు సభ్యులు సుధా మల్ల రవీందర్, బొచ్చు చక్రపాణి, రాస రజనీకాంత్, నాయకులు బండారి రమేష్, జెట్టి రామస్వామి, ఓరియంటి రాజేందర్, టిపియూఎస్ జేఏసీ కన్వీనర్ జానపట్ల సంపత్,టిపి యుఎస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ పిల్లల గుర్తింపు సర్వే ప్రారంభం

వివరాలు సేకరిస్తున్న సీఆర్పీ, ఐఆర్పీలు



నవతెలంగాణ-నరసింహులపేట

విద్యార్థుల డ్రా పౌట్స్ తగ్గించే ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది. ఇందులో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీ నుంచి బడి బయట పిల్లల గుర్తింపు సర్వేను ప్రారంభించింది. సీఆర్పీలు, ఐఆర్పిలు తమ కాంప్లెక్స్ పరిధి గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బడి బయట పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బడి బయటి పిల్లల గుర్తింపు, డ్రాప్ బాక్స్ పిల్లల ప్రస్తుత స్థితిపై సీఆర్పీలు, ఐఆర్పిలు నిర్వహించే సర్వేను అధికారులు రోజు పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. కాంప్లెక్స్ పరిధిలో జరుగుతున్న సర్వేను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది గ్రామాల్లో జరుగుతున్న సర్వేను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిత్యం పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, రవికుమార్, సమత, సురేందర్. సిఆర్‌పిలు శేషు కుమార్, వీరన్న, నాగేశ్వరరావు, నరహరి, ఐఆర్పి యాకాంబ్రంలు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలో నిజాం చెరువు వద్ద పెండింగ్‌లో ఉన్న మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను, జమండ్లపల్లి రెడ్యాల చెక్ డ్యాం పనులను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న నిజాం చెరువు మినీ ట్యాంక్ బండ్, సుందరీకరణ, కల్వర్టు నిర్మాణం, మురుగు నీరు మళ్ళింపు పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న చెక్ డ్యాం, బ్రిడ్జ్ పనులను పూర్తి చేయాలని, నూతన చెక్ డ్యాం బ్రిడ్జ్‌లను నిర్మించాలని వారికి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, మార్నేని వెంకన్న, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, కర్పూరపు గోపి, బండి వెంకన్న, శివ, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డిఎస్ఈ, డీఈ, ఏఈలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-వెంకటాపూర్

ఈనెల 10న మండల కేంద్రంలో జరగనున్న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేన్నోజు సూర్యనారాయణ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డిభగవాన్ రెడ్డి, సర్పంచులు మాడ ప్రకాష్, పాముకుంట్ల కిసాన్ సెల్ అధ్యక్షుడు జంగిలి రవి, భద్రయ్య నాయకులు జాటోత్ గణేష్, మామిడి శెట్టి కోటి, రహీముద్దీన్, కొంపల్లి రాజిరెడ్డితో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


గిరిజన మోర్చా జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా



నవతెలంగాణ-మంగపేట

అనారోగ్య కారణాలతో బీజేపీ గిరిజనమోర్చా జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు జబ్బ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.గత సంవత్సరం కోవిడ్ పాజిటివ్ రావడంతో నాటి నుండి ఆరోగ్యం సహకరించడంలేదని, పార్టీ నాకిచ్చిన బాధ్యతలను పూర్తి స్థాయిలో చేయలేకపోతున్నానని తెలిపారు. దీంతో నేను గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షపదవికి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు చితలపూడి భాస్కర్‌రెడ్డికి లేఖ ద్వారా తెలిపినట్లు పేర్కొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన టీజేఎస్ఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ యువ నాయకులు కొత్త కొండ గంగాధర్-రాజేశ్వరి ఇటీవల వివాహం జరిగింది. శనివారం హన్మకొండలోని వారి స్వగృహంలో తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, శాసన సభ్యులు తాటికొండ రాజయ్యని మర్యాద పూర్వకంగా కలువగా సతీసమేతంగా నూతన దంపతులకు ఆతిథ్యం ఇచ్చి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు భాగ్య -ఎల్లేశ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గణపతి, వనపర్తి సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, సర్పంచ్ కత్తుల శ్రీపాల్, కాటం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు బరువు కొలిచే మెషిన్‌ల అందజేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అంగన్వాడీ కేంద్రాలకు పిల్లల బరువు కొలిచే మిషన్లను వెలికట్ట గ్రామంలో సర్పంచ్ పోసాని పుష్పలీల శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు అందజేశామని గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్య వివరాలతో పాటు ఎప్పటికప్పుడు బరువు చూసుకోవడానికి ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీను బాబు, ఉప సర్పంచ్ దీకొండ యాకన్న గౌడ్, వార్డు సభ్యులు దీకొండ రజిత, అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, శ్రీలత, శైలజ, జ్యోతి, కరోబార్ రమేష్ చందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోసాని రాములు, తదితరులు పాల్గొన్నారు.


బాలుడు మృతి



నవతెలంగాణ-వెంకటాపురం

గోదావరి సమీపంలో ఇసుకలో ఆడుకుంటూ ప్రమాద వశాత్తూ గోదావరి నీటిలో మునిగి మిచ్చా అంకిత్ (4) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మొర్రువాణిగూడెంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. శనివారం ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు.చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా చెందిన 30 మంది కూలీలు మొర్రువానిగూడెం సమీపంలోని మిర్చి తోటలో కూలీ పనులకు వచ్చారు. పిచ్చమిచ్చ బూట్లు కుమారుడు అంకిత్ ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



త్వరలో నూతన మండలంగా మల్లంపల్లి : జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ-ములుగు

త్వరలో మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పడుతుందని ములుగు జెడ్పీ చైర్మన్ జగదీశ్వర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏటువంటి ప్రచారాలను నమ్మవద్దని, మండలం ఖచ్చితంగా ఏర్పడి తీరుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ మల్లంపల్లి మండల ఏర్పాటు విషయంలో సానుకూలంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.



కాకతీయుల కళా విశిష్టతకు పూర్వ వైభవం

టూరిజం హబ్‌గా పాలకుర్తి - సీఎం కేసీఆర్ కృషితోనే దేవాలయాలకు పూర్వవైభవం - పర్యాటక కేంద్రాలుగా చారిత్రక ఆలయాలు

తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ కృషి - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





నవతెలంగాణ-పాలకుర్తి

కాకతీయుల కళావిశిష్టతకు పూర్వ వైభవం తీసుకువచ్చి, టూరిజం హబ్ లుగా తీర్చి దిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్న మండలంలోని పాలకుర్తి, బమ్మెర, వల్మిడి, చెన్నూరు గ్రామాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి మనోహర్ రావు, రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావుతో కలిసి సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలోని దేవాలయాలకు, చారిత్రక క్షేత్రాలకు, కాకతీయ కళా విశిష్టతకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో గొప్ప కవులు పుట్టడం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు దక్కిందన్నారు. మొట్టమొదటి గద్య రచయిత, నిజమైన ఆదికవి పాల్కూరి సోమనాథుని స్వస్థలం పాలకుర్తి కావడంతో పాటు కాకతీయుల కాలంలో నిర్మించిన చారిత్రక ప్రసిద్ధ ఆలయాలకు పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంగా విలసిల్లుతోందన్నారు. భాగవతాన్ని రాసిన పోతన పుట్టిన స్థలం బమ్మెర. రామాయణాన్ని రాసిన వాల్మీకి రచనలు చేసిన ప్రాంతం వల్మిడి అని గుర్తు చేశారు. చారిత్రక నేపథ్యమున్న దేవాలయాలు సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురై, శిథిలావస్థకు చేరుకుని, ఉనికి కనుమరుగవుతున్న క్రమంలో సీఎం కేసీఆర్ సహకారంతో తెలంగాణ వారసత్వ సంపదను, కాకతీయుల కళా విశిష్టతను కాపాడేందుకు కృషి చేస్తున్నామన్నారు. దేవాలయాల అభివద్ధికి సీఎం కేసీఆర్ దాదాపు 50 కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు కేటాయించారని, మహా శివరాత్రికి పాలకుర్తి కళ్యాణ మండపం పనులు ప్రారంభించుకుంటున్నామని, 800 ఏళ్ల కింద ఇక్కడ పుట్టిన ఆది కవి పాల్కురికి సోమనాథుడనీ, సామాన్యులకు అర్థమయ్యే విధంగా రచనలు చేశారనీ, సోమనాథుని విగ్రహం ఇక్కడ ప్రతిష్టిస్తున్నామన్నారు. ఇక్కడ టూరిజం హరిత హెూటల్ నిర్మించనున్నట్లు చెప్పారు. హెూటల్ కోసం స్థలం ఇచ్చిన దాతలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని, టూరిజంలో ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. హరిత హెూటల్ 25 కోట్ల రూపాయలతో నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. శివరాత్రి నాటికి మరిన్ని పనులు చేసి పోతన క్షేత్రాన్ని ప్రారంభం చేసి, హెూటల్ శంకు స్థాపన చేసేందుకు మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్‌ను ఆహ్వానిస్తామన్నారు. పోతనని సమైక్యాంధ్ర రాష్ట్రంలో ఎవరూ పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ స్వయంగా బొమ్మెర ప్రాంతాన్ని సందర్శించి 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. బొమ్మెరలో 22 అడుగుల పోతన విగ్రహం తయారు చేస్తున్నామన్నామన్నారు. ఒంటిమిట్ట, భద్రాద్రికి ఆలయాలకు సమానంగా వల్మిడీ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ కృష్ణవేణి, ఆర్అండ్‌బి ఎస్‌సి అల్లమనేని నాగేందర్ రావు, పిఆర్ ఎస్‌సి చంద్రశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ నరసింహా రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస రావు, జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి మదర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరమనేని యా కాంతరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, వీరమల్ల బాబురావు , తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు పోటీ పరీక్షలు : జెడ్పీ సీఈవో ప్రసూనరాణి



నవతెలంగాణ-ములుగు

జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించాలంటే ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు పోటీపరీక్షలలో తర్ఫీదు పొందాలని, అందుకు సబ్జెక్టుల వారీగా పోటీల నిర్వహణ ఉపయోగపడతాయని జిల్లా పరిషత్ సీఈవో ప్రసూన రాణి అన్నారు.జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో సీఈవో ప్రసూన రాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో 147 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో తెలుగు మీడియం విభాగంలో పి.నికిత ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో వి.భావన, తృతీయ స్థానంలో డీ.జోత్న, ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో జి.సుస్మిత, ద్వితీయ స్థానంలో వి.హరీష్, తృతీయ స్థానంలో ఏ.హరిని విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రసూనరాణితో పాటు, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ పలువురు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఉదయం జరిగిన ప్రశ్నాపత్రాల విడుదల కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని పాల్గొని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఐక్యంగా ఇట్టి కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం జరిగిన సోషల్ స్టడీస్ ఫోరం ములుగు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. సోషల్ స్టడీస్ ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులుగా వేం యాకుబ్ రెడ్డి, అధ్యక్షులుగా బానోత్ దేవ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా మద్దెల నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా గడల నాగేశ్వరరావు, గుండు రవి ప్రసాద్, అట్కురి ప్రమీలను ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.



స్త్రీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య అన్నారు. కేసముద్రం మార్కెట్లో జిల్లా నాయకురాలు శివారపు శారద అధ్యక్షతన జరిగిన పిఓడబ్ల్యూ జిల్లా మూడో మహాసభలో పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ నాలుగు దశాబ్దాలకు పైగా స్త్రీ పురుష సమానత్వాన్ని, అన్ని రంగాలలో సమభాగ స్వామ్యాన్ని కోరుతు స్త్రీలపై సాగుతున్న అణిచివేతను, శ్రమ దోపిడిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్త్రీల హక్కుల పరిరక్షణ కోసం, కుల, వర్గ, మత, జాతి వివక్షలకు వ్యతిరేకంగా నిరంతరం మహిళా ఉద్యమాలతో పాటు సమాజంలో సాగుతున్న అనేక సమూహల పోరాటాల్లో భాగస్వామ్యం అవుతుందని సంఘీభావం తెలుపుతున్నదన్నారు. కేంద్రంలో బిజెపి హిందుత్వ పాసిస్టు పాలన, నిరంకుశ, నియంతత్వ, రాక్షస పాలన నడుస్తుందని దీనికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుజ్జు కృష్ణవేణి, ఊకే పద్మక్క, ఆగబోయిన నర్సక్క, బట్టు బిన్నమ్మ, తుడుము అనురాధ, పొన్నం రమ, జక్కుల కొమరక్క, దాసరి సరూప, రామడుగు శ్యామల, అరుణోదయ కళాకారులు ఎడంపాక శ్రీశైలంచారి, హరీష్, బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజన్న, గుజ్జు దేవేందర్, బూర్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని రకాల సరుకులను ఎగుమతులు, దిగుమతులు చేస్తూ సేవలు అందిస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ హమాలి కార్మికులు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకులు రాజు, కుంట ఉపేందర్ సమక్షంలో సంఘంలో చేరినారు. వారికి కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు హమాలీల శ్రమను దోచుకోవడం తప్ప వారి సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ దుర్మార్గమైన లేబర్‌కోడ్‌లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు సాధన కోసం పోరాటాలు సాగుతున్నటువంటి సమయంలో మార్కెట్ హమాలి కార్మికులు సిఐటియులో చేరటం పోరాట శక్తిని మరింత పెంచుతుందని, చేరిన కార్మికులను అభినందించారు. సిఐటియులో చేరిన వారిలో సముద్రాల వెంకన్న, మధు, శ్రీను, సతీష్, నిరంజన్, ఉపేందర్, కృష్ణలతో పాటు హమాలీ కార్మికులు ఉన్నారు.

నల్లబెల్లం, నాటుసార పట్టివేత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని కొమ్మనపల్లి తండా గ్రామంలో జరిపిన దాడుల్లో 2500 కేజీల నల్లబెల్లం 210 కేజీల పట్టిక 50 లీటర్ల నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తిని నల్లబెల్లాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కొమ్మనపల్లి తండాకు చెందిన గుగులోతు అనిల్ (25), డ్రైవర్ పాడియా వెంకన్న అలియాస్ దేవన్న అనే వ్యక్తులు అశోక్ లేలాండ్ వాహనం నందు ప్లాస్టిక్ బ్యాగ్‌లలో ఒక్కో బ్యాగులో 50 కేజీల చొప్పున మొత్తం 2500 కిలోలు రవాణా చేస్తుండగా వాహనాన్ని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు శ్రీనివాస్, రవళి, మధు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిక రవీందర్ అన్నారు. మండలంలోని వెంకటాపురం, కేవుల తండా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నామని తల్లిదండ్రులకు తెలిపారు. ప్రభుత్వం ఈనెల 18 వరకు ఇంటింటి సర్వే చేపడుతుందని అన్నారు. ప్రత్యేక కార్యచరణతో పాటు 6 నుండి 14 సంవత్సరాలు, 15నుండి 19 సంవత్సరాల వయసుగల డ్రాప్ అవుట్స్ పిల్లల వివరాలు సేకరించి స్థానిక పాఠశాలలో చేర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రాధిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ల ఫిర్యాదు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులను జమ చేసే అకౌంట్ల యొక్క డిజిటల్ కీలను అక్రమంగా పెట్టుకున్న ఎంపీడీవో, ఎంపీఓలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గూడూర్ ఎస్ఐ దిలీప్ కుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీల యొక్క డిజిటల్ కీలు, టోకెన్లను పంచాయితీ వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజు, యాకయ్య, బాలు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

మనఊరు-మనబడి పనులు పూర్తి చేయాలి

ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలో కొనసాగుతున్న మన ఊరు-మనబడి పనులను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను సర్పంచ్ చింతల భాస్కర్ రావుతో కలిసి పరిశీలించారు. మన ఊరు-మనబడి పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. నర్సరీలో హరితహారం మొక్కలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలకు డిజిటల్ బరువు కొలిచే యంత్రాలను అందజేస్తామన్నారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు వివరించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. స్థానిక ఆరోగ్య వైద్య ఉపకేంద్రాన్ని సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. త్వరలో ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఏఎన్ఎం సుంకరి ఈశ్వరి, అంగన్వాడి టీచర్లు పసుల స్వరూప, చింతల ఇందిర, ఆశ వర్కర్లు రాధిక, శోభ, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -కొత్తగూడ

తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కొత్తగూడ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఈసం సురేందర్ రావు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసినవారు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 19వ తేదీ నుంచి 13 వరకు అపరాధ రుసుంతో చెల్లించుకోగలరని అన్నారు. కొత్తగూడ ఆశ్రమ హైస్కూల్ (బాలుర) స్టడీ సెంటర్ యందు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ యస్.వెంకన్న 9440413765,7103233910 నెంబర్లకు సంప్రదించాలన్నారు.



టీఎస్ టీటీఎఫ్ స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం



టీఎస్ టిటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఐ రమాదేవి చేతుల మీదుగా జిల్లా నూతన సంవత్సర స్టికర్ క్యాలెండర్ 2023 ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన 3 డీఏ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ ఏరియాస్ ఇవ్వాలని, ప్రమోషన్, బదిలీలు చేపట్టాలని కోరారు. పిఆర్సీలో భాగంగా ఏజెన్సీలో పని చేస్తున్న ఉద్యోగులకు ఏహెచ్ఆర్ఏ,ఎస్సీఏ ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భద్రు నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామారావు, రాష్ట్ర నాయకులు రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్చ నాయక్, భాస్కర్, రాజు, శంకర్, భవుసింఘ్, శ్రీను, బి.రామారావు, వెంకన్న, శ్రీను, రవీందర్, మూడ్ బాలాజీ, రాజు, సురేష్, రవి, కుమారి, అరుణ, తారాబాయి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను శిశువుల తల్లిదండ్రులు, గర్భిణులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. శనివారం చిట్యాల గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలకు డిజిటల్ బరువు కొలిచే యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. గర్భిణులు ఆకుకూరలు, గుడ్లు, పోషకాహారం తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. లోప పోషణ గల చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని టీచర్లకు సూచించారు. ఇంచార్జి సర్పంచ్ ఈదురు లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, అంగన్వాడీ టీచర్లు పులుగుజ్జా రాజేశ్వరి, ఈదురు శోభ, పాక దుర్గ, బీఆర్ఎస్ నాయకులు ఈదురుఅశోక్, ఈదురుయాదయ్య, పులుగుజ్జశోభ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



బీఆర్ఎస్ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం చిన్నవంగరలో పార్టీ అధ్యక్షుడు కొండపల్లి విజయపాల్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి, బూత్ కమిటీ, కన్వీనర్లు ఎంపిక చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. కేసీఆర్ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి ఎర్రబెల్లి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, నాయకులు జలగం శేఖర్, మాజీ జెడ్పీటీసీ జలగం వెంకటయ్య, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, గ్రామ యూత్ అధ్యక్షులు బొమ్మెర నగేష్, విద్య కమిటీ చైర్మన్ జలగం యాకయ్య, పార్టీ కార్యదర్శి శివరాత్రి సోమనర్సయ్య, వార్డు సభ్యులు గూడెల్లి రజిత సోమయ్య, బొమ్మెర సోమన్న పాల్గొన్నారు.

చైర్మన్ పై అసత్య ప్రచారాలు మానుకోండి

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఉన్న నోటీస్ బోర్డు పై రాసిన డైరెక్టర్ల పేరులో బండారి మల్లయ్య పేరు పక్కన గారు అని రాయకపోవడం చాలా బాధాకరమని అది కేవలం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వల్లనే అని అనుకోవడం అర్థరహితమని సొసైటీ డైరెక్టర్ శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెయింటర్ చేసిన పనికి చైర్మన్ మీద ఆరోపణ చేయడం సరికాదని, ఇది గంధంపల్లి గ్రామానికి సంబంధించిన పెయింటర్ స్వయంకృతాపరాధం అని తెలియజేశారు. సొసైటీ కార్యాలయంలోనే కాకుండా రాజకీయంగా, సమాజం పరంగా ప్రతి వ్యక్తికి గౌరవిస్తూ కుల మత భేద తేడాలు లేకుండా అందరినీ గౌరవించే మంచి మనసుతో కలిగిన వ్యక్తి మూల మధుకర్ రెడ్డి అని, కావున వారి పై ఇలాంటి ఆరోపణలు చేయవద్దని పేర్కొన్నారు.

సంతను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



మండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న వేట వెంకటేశ్వర దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంతను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భూక్య బుజ్జి, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్‌లు కోరారు. వేట వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సంతను శనివారం ప్రారంభించి మాట్లాడారు. మండలంలో సంత లేకపోవడం వలన పశువుల కొనుగోలు దారులు, వినియోగదారులు, ఇతర చిరు వ్యాపారులు వ్యయ, ప్రయాసలతో కూడిన ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. అందుబాటులో ఉన్న ఈ సంత వలన రవాణ ఖర్చులు, ప్రయాణ భారం తగ్గడమే కాకుండా సమయం కూడా ప్రజలకు కలసివస్తుందన్నారు. ఇక నుండి మండలంలో ప్రజలకు ప్రతి శనివారం సంత అందుబాటులో ఉంటుందని ఈ సంతను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూడిద రాణి, దేవాలయ కమిటీ సభ్యులు యం.వెంకటేశ్వర్లు, సంత నిర్వహకులు తునగర్ విజయ్, వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాకాల ఏటి పరిసరాల పరిశీలన

నవతెలంగాణ-గార్ల



పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పాకాల ఏటి పరిసర ప్రాంతాలను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ జిల్లా అధికారుల బృందం శనివారం పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డిఈ రాజేందర్, ఎఇ అనిల్ బృందం పాకాల ఏటి ఒడ్డుతో సహా పరిసర ప్రాంతాలను, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అనువైన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఏటి పరివాహక ప్రాంతాల పరిశీలనకు వచ్చిన ఆర్ అండ్ బి అధికారులకు బ్రిడ్జి సాధన కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కె.ఈశ్వర్ లింగం, జి.వెంకటరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, సర్పంచ్ కుసిని బాబురావులు వరదల సమయంలో చెక్ డ్యాంపై ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం త్వరితగతిన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టేలా అధికారులు కృషి చేయాలని కోరారు.



రైతు సంక్షేమ ప్రభుత్వ సంకల్పం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మక్క పెళ్లి గ్రామంలో చెన్నూరు రిజర్వాయర్ మెయిన్ కెనాల్ ఉండగా రవాణా సౌకర్యం అంతరాయం కాకుండా ఉండేందుకు కెనాల్ పై నిర్మించే బ్రిడ్జి నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగు నిర్మించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ రాము, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, స్థానిక సర్పంచ్ పుష్కరి శోభారాణి, ఎంపీటీసీ రామకోటి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణా రెడ్డి శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పేదల పక్షపాతి అని అన్నారు. లబ్ది పొందిన వారిలో గంగరబోయిన సరోజన 80,000, కడకంచి శ్రీధర్ 52,000, బి.సత్తయ్య 28,000, షబానా 28,000లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీ కరుణాల వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్ర రెడ్డి, గిరబోయిన అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లు నియమాలు పాటించాలి

జనగామ ఆర్డీవో మధుమోహన్

నవతెలంగాణ-జనగామ



పట్టణంలోని వాటర్ ప్లాంట్లు చట్టబద్దంగా అనుమతులు తీసుకోవాలని నిబంధనల ప్రకారం ప్రామాణికతలను పాటిస్తూ నిర్వహించాలని జనగామ ఆర్డీవో మధుమోహన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తన కార్యాలయంలో వాటర్ ప్లాంట్ల యజమానులతో శనివారం ఆర్డీవో కార్యాలయంలో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతీ వాటర్ ప్లాంటూ బ్యూరో అఫ్ స్టాండర్డ్స్ వారి వద్ద నుండి అనుమతి పొందాలన్నారు. వ్యాపారం చేసుకుని బ్రతికే హక్కు ఉందని తమ దృష్టిలో వ్యాపారులు ఒక విధంగా సమాజానికి సేవ చేసే వారీగా చూస్తామన్నారు. కానీ చట్ట బద్ధం గా నియమాలు పాటించని వారిపై ప్రజా ఆరోగ్యం దృష్ట్యా కఠిన చర్యలు వుంటాయని ఆయన తెలిపారు. త్వరలోనే బిఎస్ఐ అధికార్లతో వాటర్ ప్లాంట్ల యజమానులకు ఒక అవగాహన సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశం లో పాల్గొన్న జనగామ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు, న్యాయ వాది సాదిక్ అలీ మాట్లాడుతూ ఇప్పుడున్న నిబంధనల ప్రకారం ప్రతీ వాటర్‌ప్లాంటూ బిఎస్ఐ అనుమతి తీసుకోవాలని ఆమేరకు హైకోర్టు ఉత్తర్వుల కాపీలను వాటర్ ప్లాంట్ల యాజనులకు అందజేశారు. తదుపరి జరిగే సమావేశంలోమున్సిపల్ కమిషనర్‌ను, ఆహార భద్రత అధికారిని భాగస్వామ్యం చేయాలని సాదిక్ అలీ ఆర్డీవోను కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ వాటర్ ప్లాంట్ల సంఘం కార్యదర్శి తిరుమలరెడ్డి, వాటర్ ప్లాంట్ల యజమానులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకపరిచిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పోలీసు కానిస్టేబుల్ విధి నిర్వహణలో ఆటంకపర్చిన వారిపై కేసు నమోదు చేయాలని ఓ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ఆలే రాఘవేందర్ తెలిపారు. హైద్రాబాద్ నుంచి జనగామ జాతీయ రహదారి రాఘవాపూర్ గ్రామ సమీపంలో స్పీడ్ లేజర్ గన్ విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో శనివారం రేపాకుల శ్రీనివాస్, నేర్ల సురేందర్ జెన్కో విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న వారు, సదరు కానిస్టేబుల్ పై అసభ్య పదజాలంతో మాట్లాడినారని కానిస్టేబుల్ సంతోష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆటంక పరిచిన వారిపై చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం మండల అధ్యక్షుడు అధ్యక్షతన శనివారం మండలంలోని మీదికొండ, రాఘవాపూర్, చాగల్ గ్రామ క్లస్టర్ పరిధిలో నాయకులు మాదిరెడ్డి రాఘవరెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, కనకం గణేష్, జోగుకుమార్, మండల కస్టర్ ఇన్చార్జి కనకం రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, మండల యూత్ అధ్యక్షులు గుండె మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల నరసింహ, మండల యూత్ ప్రచార కార్యదర్శులు గుండె రంజిత్ కుమార్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు చేపూరి కుమారస్వామి, గ్రామ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, వార్డు సభ్యులు భాస్కుల స్వామి, కందుకూరి సురేష్, ఆధ్వర్యంలో పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు వారధులుగా ఉండి, కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అమలు తీరు, అభివృద్ధి పనులు గూర్చి గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికీ వివరించే బాధ్యత గ్రామ, గ్రామాన 200మందికి ఒక్కరిగా నియమించిన క్లస్టర్ ఇంచార్జీలపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-గూడూరు

గత కొన్ని ఏళ్లుగా మండలంలోని తీగలవేణి గ్రామంలో ఉన్న మెడ వేస్ట్ గ్రానైట్ కంపెనీలో వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తీగలలేని ఎంపీటీసీ వేణు వాసుదేవా రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. మెడ్ వేస్ట్ గ్రానైట్ కంపెనీలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో హెూదాల్లో విధులు నిర్వహిస్తున్న 20మంది కార్మికులకు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతుండడంతో మా సమస్యలను మేడ్ వేస్ట్ గ్రానైట్ కంపెనీ ఉన్నత ఉద్యోగులు అడ్డుకుంటున్నారని సమస్యను పరిష్కరించాలని ఎంపిటిసి వాసుదేవారెడ్డిని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో లక్ష్మణ్, ఉప్పలయ్య సక్రు, మల్లేష్, వెంకన్న కార్మికులు ఉన్నారు.



అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని జెడ్పిటిసి జోరుక సదయ్య,ఎంపిపి సుజాత సంజీవరెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలో టిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బలుగూరి తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.గ్రామాల్లో నిరుపేదలకు 5లక్షలతో స్వంత ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామంటూ దరఖాస్తు ఫారాలు తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.అసత్య ప్రచారాలు చేయడం సులువని అభివద్ధి చేయడం చాలా కష్టమన్నారు.సిఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అంచెలంచెలుగా అభివద్ధి చేస్తూ ముందుకు వెళ్తుంటే కళ్ళుండి చేసిన అభివృద్ధిని చూడలేని దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారన్నారు. ప్రభుత్వం నిరుపేదలందరికి ఇండ్లను అందించడం కోసం ప్రణాళికలు తయారు చేసిందని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు తప్పకుండా వస్తాయని వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీయే ఇండ్లను ఇప్పించదని చెప్పుకోవడానికి ముందస్తుగా ఈ దరఖాస్తులు తీసుకుంటున్నారని విమర్శించారు.ఎక్కడ అధికారంలో లేని వారు ఏవిధంగా ఇండ్లు ఇప్పిస్తారని ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, చేసిన అభివద్ధి చూసి ప్రజలు పట్టం గడితే ప్రజాప్రతినిధులుగా ప్రజా సేవ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో తిరిగి అమాయక ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ మోసం చేస్తే సహించేది లేదన్నారు.

ఎన్నికలు దగ్గర పడుతుంటే ప్రజలను మభ్యపెడుతున్నారని బిఆర్ ఎస్ ను విమర్శించే హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,సర్పంచ్ ధర్మారావు,ఎంపిటిసి వనిత పున్నం చందర్ రావ్, మాజీ సర్పంచ్ శ్రీహరి,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు,ఉప సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల ప్రత్యేక అధికారిరఘువరన్కాలేశ్వరం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటు చేసిన నర్సరీనిశనివారం సందర్శించినారు. అనంతరం కాలేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించినారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత గారితో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోకంటి వెలుగు కార్యక్రమం క్రింద ప్రజలకు గ్రామాలవారీగా వైద్య పరీక్షలు చేపట్టుటకు ముందస్తు ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మహదేవపూర్ ఎంపీడీవో శంకర్, మండల పంచాయతీ ఆఫీసర్ ప్రసాద్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మిత , హెచ్. ఇ. ఒ స్వామి, తదితరులు ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల తహశీల్దార్ గా శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహించిన జీవాకర్ రెడ్డి కాటారం మండలానికి బదిలీ కాగా, మహాదేవపూర్ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ మండలానికి బదిలీ అయ్యారు. ఇటీవల కాటారం సబ్ డివిజన్ లోని ఐదు మండలాల్లో తహసీల్దార్లు వెనువెంటనే బదిలీలు కావడం విశేషం.

బీజేపీలో పలువురు చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని లో సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలంలోని నాగేపల్లి, అన్నారం గ్రామానికి చెందిన యువకులు శనివారం అలం కొమ్మయ్య, పాలిక సుధాకర్ ,పూతల స్వామి,శనిగరం నీరేశ్,పూతల రామ స్వామి లడ్డు ,మడే రాజు ఇంకా కొంతమంది బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుదే శేఖర్,మండల ఉపాధ్యక్షుడు మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ గోమాస సంతోష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శనిగరం కిష్టయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు దుర్గం శేఖర్ తదితరులు ఉన్నారు.

పల్లెప్రగతి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు : ఏపీడీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామాల్లో పల్లెప్రగతి పనులు, ప్రకతి వనాలు, పారిశుద్ధ్యం పనులపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అశ్రద్ధ చేయవద్దని, ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఉపాధి ఎపిడి మంజుల సూచించారు. శనివారం మండలంలోని నాచారం గ్రామంలో ఆకస్మికంగా పల్లెప్రగతి పనులు, పారిశుధ్యం, పల్లె ప్రకతి వనాన్ని పరిశీలించారు.అనంతరం గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఉపాధిహామీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా భరత్‌రెడ్డి

నవతెలంగాణ-గణపురం

సోషల్ మీడియా భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా వీసం భరత్ రెడ్డిని శనివారం నియమించారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిరెడ్డి, జిఎంఆర్ ఎం జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి. సోషల్ మీడియా ఇంచార్జి సతీష్ రెడ్డి కి నాయకులు కతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిజెపి మంథని మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల రాజు, కందుల శ్రీనివాస్ తోపాటు పలువురు న్యూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు రాబోయే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను,మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుపోయి వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి డీసీసీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లైశెట్టి రాజు, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షులు రాకేష్, డిఎస్పి సోషల్ మీడియా మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

నవతెలంగాణ-కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా బదిలీ ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం కాటారం మండలం తాహసిల్దార్ గా జివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన పి శ్రీనివాస్ ను కలెక్టర్ కార్యాలయం సుపెరింటెండెంట్ గా బదిలీపై వెళ్లారు. మలహర్ మండలం నుంచి జివాకర్ రెడ్డి కాటారం మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ జివాకర్ రెడ్డికి రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదే మృతి

నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ షాక్ తో పాడి గేద మతి చెందిన సంఘటన మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామంలో శనివారం జరిగింది రైతు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన పర్లపెల్లి కుమార్ కు చెందిన పాడి గేదేను మేత కోసం తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మతి చెందింది అని తెలిపారు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ క్రిందికి ఉండడం వల్ల పశువులు మేత కోసం వెళ్ళినప్పుడు ఎర్త్ కు విద్యుత్ సరఫరా కావడంతో గేద మతి చెందినట్లు రైతు పేర్కొన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన గతంలో ఇలాంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయని గ్రామస్తులు తెలిపారు.

గ్రామాల్లో రైతు పంటచేలలో పొలాల్లో విద్యుత్ తీగలు ట్రాన్స్ఫార్మర్లు క్రిందికి ఉండడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగి పశువుల మత్యువాత పడుతున్నాయని తెలిపారు సంబంధిత జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు మతి చెందిన గేదే విలువ సుమారు 30 వేలు ఉంటుందని రైతు తెలిపారు.

చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



సీనియర్ సివిల్ న్యాయమూర్తి జయరాంరెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల

చట్టాలపై సమాజంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు అన్నారు. మండలంలోని వెలిశాల గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ భూపాలపల్లి ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు దిశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అని, క్షణిక ఆవేశాలకు లోనై చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని కేసులతో జైళ్ల పాలు కావద్దని, కుటుంబ యజమాని జైళ్లకు వెళ్లడంతో కుటుంబం వీధిన పడుతుందన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలకు విద్యనందించాలని వారిని పనులకు తీసుకువెళ్లి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయరాదన్నారు. బాల్యవివాహాలను నిరోధించి, పిల్లలకు ప్రభుత్వం కల్పించే పథకాలను అందించాలని సూచించారు. బీద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సమన్యాయం కలిగించేలా చూడాలని కోరారు.వివిధ రకాల చట్టాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్సై చల్ల రాజు, చిట్యాల ఎస్ఐ కష్ణ ప్రసాద్, లీగల్ సర్వీస్ సిబ్బంది సురేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, న్యాయవాదులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి : జీఎస్ఆర్

నవతెలంగాణ-భూపాలపల్లి

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని టిపీసీసీ సభ్యులు, భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షత వహించగా, గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పేదవారు బ్రతకలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రైతువ్యతిరేక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. ఎనిమిదేళ్ళ పాలనలో ప్రధాని మోదీ, సిఎం కేసీఆర్ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి దశాదిశ నిర్దేశించగల బలమైన నాయకుడు రాహుల్ గాంధీయేనని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీయేనని, అందకు వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారని, బ్రిటిష్ వారిని తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్,



భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువనసుందర్, ఐ ఎన్ టి యు సి నాయకులు పసునూటి రాజేందర్, జోగు బుచ్చయ్య, బుర్ర కొమురయ్య, జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్, ఎస్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్, గురిజాల రవి, మహేందర్, రజనీకాంత్, చరణ్, నాను, రంజిత్, పర్వీ, కిషోర్ రెడ్డి, ఎస్.పి.కే సాగర్, శ్రీను, అనిల్, సురేష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బీజేపీ అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలి : గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

బిజెపి అసత్యపు ఆరోపణలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా ఆ త్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధి : గా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం విష ప్రచారాలు చేస్తున్న, రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేటాయించకుండ చేస్తున్న క్రమంలో భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ సోషల్ మీడియా యువకులు తిప్పికొట్టాలని కోరారు.సోషల్ మీడియాలో అన్నిరకాలుగా ముందుండాలని,గౌ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివద్ధి,సంక్షేమ పథకాలను విస్తతంగా ప్రచారం చేయాలని కోరారు. స్థానికంగా జరుగుతున్న వాస్తవాలను వక్రీకరిస్తున్న ప్రతి పక్ష పార్టీల వాక్యాలను ఎప్పటికప్పుడు తిపోయికొట్టాలని సూచించారు.సోషల్ మీడియా వేధికగా పని చేసే ఉత్సహవంతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ, మండలాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌లను నియమించారు. తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివద్ధి సంస్థ చైర్మన్,రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినెటర్ వై సతీష్ రెడ్డి ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి , రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపాల్ చైర్మన్ వెంకట రాణి సిద్దు, వైస్ చైర్మన్ హరిబాబు, జడ్పీటీసీ లు జోరుక సదయ్య,గౌరె



సాగర్,ఎంపీపీ తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, సుజాత సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘుపతి రావు, చైర్మన్ లు పూర్ణ చందర్ రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక 'నవ తెలంగాణ' దినపత్రిక



నవతెలంగాణ-కాటారం

నిరంతరం ప్రజా సమస్యలపై ప్రచురితమయ్యే వార్తలను ప్రచురించే దినపత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికలో ఉన్నది ఉన్నట్లుగా నీ కచ్చితంగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని అన్నారు. ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికి తీసే దినపత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సర్పంచులు తేప్పల దేవేందర్ రెడ్డి, ఆత్మకూరు రాజయ్య యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, కాటారం రిపోర్టర్ గోనె సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మండలంలో శనివారం నవతెలంగాణ క్యాలెండర్ ను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ రంజిత్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాసే పత్రిక అని వాస్తవాలు వెలుగులోకి తీసుకొచ్చి కార్మికులు, కర్షకుల, శ్రామిక, రైతుల, బడుగు బలహీన వర్గాల, పేదల పక్షాన నిలబడిందనీ ఉన్నది ఉన్నట్లు రాసే పత్రిక నవ తెలంగాణ అని ఆయన కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవ తెలంగాణ దినపత్రిక ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం రిపోర్టర్ గోనె సుధాకర్ రెడ్డి, మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, బి ఎస్ పి మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బొడ్డు స్మరణ్, యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీపరీక్షలు

నవతెలంగాణ-మహాముత్తారం

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్టా తెలంగాణ కౌన్సిల్ అఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (టిఎస్ఎస్ సిఇర్ జి) భారతి ఫౌండేషన్ తో మండల స్థాయిలో శనివారం స్పెల్ విజార్డ్ , స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ పోటీలలో విజేతలుగా నిలిచినా వారికి ఎం ఈ ఓ దేవా నాయక్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని మండల ఆర్గనైజర్ ఎ. రాజు తెలిపారు. విజేతలుస్పెల్ విజార్డ్ లో మోడల్ స్కూల్ నుండి టి సాహిలోహిత ప్రథమ బహుమతి విధ్యశ్రీ ద్వితీయ బహుమతి . స్టోరీ టెల్లింగ్ లో సాహిలోహిత (ప్రథమ బహుమతి కె సింధూజ ద్వితీయ బహుమతి అందజేశారు. విజేతలకు జిల్లా స్థాయిలో ఈనెల 22న పోటీలు నిర్వహించ బడతాయని కోఆర్డినేటర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హెచ్ .దేవ్ సింగ్, మండలంలోని వివిధ పాఠశాలనుండు ఉపాధ్యాయులు డి బాలరాజు , వై రవీందర్ , సి హెచ్ సోమేశ్వరి , ఈశ్వనాథ్ , తేజస్విని పాల్గొన్నారు .

బీఆర్ఎస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా హాఫిజ్

నవతెలంగాణ-గణపురం

బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మండల కేంద్రానికి చెందిన హాఫీజ్ ను నియమించారు. నియామక పత్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి జయశంకర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, సతీష్ రెడ్డి .నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన యువ నాయకులు జి ఎం ఆర్ ఎం ట్రస్ట్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహారావు. మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి.గణపురం సర్పంచ్ నరగాని దేవేందర్ గౌడ్ కు కతజ్ఞతలు తెలిపారు

కంటి వెలుగును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం సందర్శించి జడ్పీ శివ మండల ప్రత్యేక అధికారి రఘువరన్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌తో కలిసి మహదేవపూర్ ఎస్టీ హాస్టల్ ఆవరణలోశనివారం రోజున కంటి వెలుగు కార్యక్రమం క్రింద వైద్య పరీక్షలు నిర్వహించుటకు స్థలాన్ని పరిశీలించి తగు ఏర్పాట్లు చేయాలని మెడికల్ ఆఫీసర్ గారికి సూచిస్తూ గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా హాస్టల్ ఆవరణను శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డికి ఆదేశించినారు.

అలంకారప్రాయంగా రైతు వేదికలు.?

ప్రారంభానికి నోచుకోని వైనం

అందుబాటులోకి తీసుకరావాలని రైతుల వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వ్యవసాయంలో ఆధునిక పోకడలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన రైతువేదికలు అలంకారప్రాయంగా మారాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 5 వేల మంది రైతులకు ఒక రైతు వేదికను ఏర్పాటు చేయాలని సూచించింది. దీంతో మండలంలో నాలుగు క్లస్టర్లు తాడిచెర్ల, రుద్రారం, పెద్దతూండ్ల, కొయ్యూర్ గ్రామాల్లో ప్రభుత్వం రైతు వేదికల నిర్మాణాలు చేపట్టింది.పెద్దతూండ్ల మిన హా మిగతా గ్రామాల్లో నిర్మాణాలు పూర్తయి సంవత్సరం దాటిన నేటికి ప్రారంభా నికి నోచుకోలేదు. పంటలసాగువిధానం, వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించెందుకు ఈ రైతు వేదికల నిర్మాణాలను చేపట్టారు. ఒక్కో వేదిక రూ. 21 లక్షలు వెచ్చించి, మండలంలో నాలుగు వేదికలు రూ. 84 లక్షలతో నిర్మాణం చేపట్టారు.రుద్రారం రైతు వేదిక మినహా మిగతావి వినియోగంలోకి రాలేదు.

అవగాహన కరువు..

రైతులంతా ఒకే దగ్గర కూర్చొని పంటలపై చర్చించుకునేందుకు వీలుగా ప్రభుత్వం రైతుల వేదికలను ఏర్పాటు శ్రీకారం చుట్టింది. ఇందులో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కార్యాలయం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కార్యాలయంతో పాటు మీటింగ్ హాల్ ఏర్పాటు చేశారు.ఆయా క్లస్టర్ల విస్తరణ అధికారి ఆ క్లస్టర్ల రైతులకు సాగుపై అవగాన కల్పించాల్సి ఉంటుంది. మండలంలో రుద్రారం గ్రామంలో అధికారికంగా ప్రారంభం కానున్న ఉపయోగంలోకి తీసుకొచ్చారు.కానీ మిగతా గ్రామాల్లో రాలేదు.దీంతో వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ శాఖ కార్యాలయనికే పరిమితమవుతున్నారు.అలాగే రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఉత్సావ విగ్రహాలుగానే ఉండాల్సిన పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. రైతు వేదికలు అంతా సిద్ధమై ప్రారంభానికి నోచుకోక ఎదురుచూస్తున్నారు.ఇన్ని లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన రైతువేదికలు నిరుపయోగంగా ఉండటంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వినియోగంలోకి వస్తే రైతులు వేయాల్సిన పంటల రకాలు, సశ్య రక్షణ చర్యలు, మందులు వాడాల్సిన మోతాదులపై అవగాహన కల్పించేందుకు వీలుండనుంది.

వినియోగంలోకి తీసుకరావాలి : అక్కల బాపు

ప్రజాధనంతో ఏర్పాటు చేసిన రైతు వేదికలను ఉపయోగంలోకి తీసుకరావాలి.రైతు వేదికలు పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా నిరుపయోగంగా ఉండటంతో రైతులు సూచనలు, సలహాలు కోల్పోతున్నారు. పంటలను సాగుచేసే విధానం, రసాయనాల వినియోగం, తెగుళ్ల నివారణ, పంటల కాలాలు వంటి తదితర వ్యవసాయ సంబంధించిన వివరాలను అధికారులు సూచించాలి.

ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాటారం

బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ ను కలసి శనివారం పిర్యాదు చేశారు. గత కొన్ని రోజుల క్రితం నుండి డా.అర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆఫిల్ కంపెనీ ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని , అఫిల్ కంపెనీ వారి నుండి హెచ్చరికలు అర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ కి వస్తున్నాయి. అయితే ఈ ట్యాపింగ్ రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వాలు చేశాయా? లేక ఇతరులు ట్యాపింగ్ చేస్తున్నారా అని, సమగ్ర విచారణ జరిపి, దోషులపై కఠినమైన చర్యలు తీసుకో వాలని బీఎస్పీ కాటారం మండల కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంథని నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్న, జయశంకర్ భూలపాలపల్లి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, మంథని నియోజకవర్గ అధ్యక్షు లు రామిల్ల రాకేష్, కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, కాటారం మం డల ప్రధాన కార్యదర్శి యమ్ డి మౌలానా, సెక్టర్ అధ్యక్షులు బీరెల్లి మహేష్, వా సంపెల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సొమ్మును బ్యాంకు అధికారులు ఆపొద్దు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతుబంధు సొమ్మును బ్యాంకు అధికారులు రుణం కింద అపుకోవద్దని ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పీక కిరణ్ లు కోరారు. శనివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు పంట సాయం కోసం రైతుబంధు పథకం ద్వారా వచ్చే డబ్బులను బ్యాంక్ అధికారులు పాత రుణం కింద జమ చేసుకోకుండా రైతులకు ఇవ్వాలన్నారు.ఇటీవల యాసంగి పంటల పెట్టుబడి కోసం ప్రభుత్వం రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ కావడంతో పాత అప్పులు ఉన్న కొంతమంది రైతుల ఖాతాలను ఫ్రీజ్ చేసి రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.బ్యాంక్ అధికారులు వెంటనే ఫ్రీజ్ చేసిన రైతుల ఖాతాలను తొలగించి,పంట సాయం కోసం వేసిన డబ్బులను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెట్టుబడి కోసం వేసిన సొమ్మును అధికారులు తీసుకోవడం ద్వారా రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి అప్పులు తేవాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఇప్పటికైనా అధికారులు రైతుబంధు సొమ్మును తీసుకోకుండా రైతులకే ఇవ్వాలని కోరారు.లేదంటే బ్యాంకుల ముందు రైతులతో కలిసి ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

రాజేశ్వర్ రావు మృతి తీరని లోటు : దుద్దిళ్ల

నవతెలంగాణ-కాటారం

మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి పుల్లూరు నాగేశ్వరరావు మతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడతూ రాజేశ్వర్ రావు కాటారం సర్పంచ్ గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జడ్పిటిసి గా ఎన్నికై ప్రాంత అభివద్ధికి ఎనలేని కషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,, కాటారం ఎంపీపీ సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె సమ్మి రెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షులు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జి రమేష్, సర్పంచులు టి దేవేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రఘురాం నాయక్, ఆత్మకూరి రాజయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల వాహనాల తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి మేడిగడ్డ క్రాస్ వద్ద శనివారం సాయంత్రం మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిషేధ వస్తువులైన మాదక ద్రవ్యాల అక్రమ రవాణా సమాచారం మేరకు పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు సరైన ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించి తగు సూచనలు తెలియజేస్తూ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ వాహనాలు రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని నిషేధిత వస్తువులు రవాణా చేసిన అపరిచిత వ్యక్తులకు సహకరించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు హెచ్చరించారు ఆయన వెంట స్థానిక పోలీసులు ఉన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మండలస్థాయి పోటీలో నిర్వహించిన స్పెల్ విజార్డ్,స్టోరీ చెప్పడంలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ సుధీర్ రెడ్డి తెలిపారు.స్టోరీ చెప్పడంలో 8వ తరగతికి చెందిన ఎం. నిత్య ప్రథమస్థాయి,స్పెల్ విజార్డ్ లో ఎన్ హర్షవర్ధన్ ప్రథమ,ఎన్ సాత్విక్ ద్వితీయ స్థాయిలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బందం అభినందించారని వైస్ ప్రిన్సిపాల్ సుధీర్ రెడ్డి తెలిపారు.

ఎల్టా ఆధ్వర్యంలో ఆంగ్ల భాషా పోటీలు

నవతెలంగాణ-గణపురం

ఆంగ్ల భాషా ఉపాధ్యాయుల సంఘం ఎల్టా ఆధ్వర్యంలో శనివారం ఆంగ్ల భాష పోటీలను నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివే 8,9వ తరగతి విద్యార్థులకు మండలస్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యత పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తూ, ప్రశంసాపత్రాలు. అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్టా కన్వీనర్ గోసుకుల వీరన్న, ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్, ఆంగ్ల భాషోపాధ్యాయులు నాగభవాని, నరేందర్, శ్రీనివాస్, నవీన్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను నమ్మవద్దు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సంబంధించినగ్యాస్ బాయిలు అదనంగా వసూలు చేస్తున్నారని పత్రికలో వస్తున్నవార్తలు చూసి శనివారం రోజున గ్యాస్ బాయిలతోజిసిసి మేనేజర్ హరిలాల్ కార్యాలయంలోసమీక్ష జరిపి ఇకనుండి ఇలాంటి ఆరోపణలు వస్తేవాహనాలు తొలగిస్తామనిహెచ్చరించారు అదనంగా బస్సు చేయకూడదనిఆదేశించారు ఈ సమస్యలోగ్యాస్ బాయిలు పాల్గొన్నారు.

బాల కార్మికులతో పనులుచేయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర మండలంలోనిబడిబాట కార్యక్రమం లో భాగంగాశనివారం సర్వేలో భాగంగా బొమ్మా పూర్ గ్రామంలో ఇటుక బట్టి వద్ద బడి ఈడు పిల్లలను గుర్తించిన ఎంఈఓ దేవానాయక్ ,బొమ్మపూర్ హై స్కూల్ హెచ్ఎం శంకరయ్య.సి అర్ పి మహేష్.ఉన్నారుబడి ఏడు బాల కార్మికులను పనులు చేయించకూడదని ఇటుక బట్టి యజమాని ఆదేశించారు.

ఆలయ మరమ్మత్తుకు రూ.50వేల సహాయం

నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండలం పాత రేగులగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క - సరలమ్మ పురాతన దేవాలయం మరమ్మత్తు లకై ఆలయ పూజారులు చీపురు చంద్రయ్య -మధునక్క బిజెపి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మానేటి శేఖర్ ని సంప్రదించగా ఆయన బీజేపీ మంథని నియోజకవర్గం, రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం గుడి మరమ్మత్తు లకు సిమెంట్ బస్తాలు, సామాగ్రి అందించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షులు ఠాకూర్ హర్ష, భూక్యా రాజేందర్,యువరాజ్, సన్నీ, కండేల సమ్మయ్య, పెద్ది సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ అశోక్ రావుకు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వెంకటేశ్వ ఆలయ చైర్మన్ దన్నపనేని అశోక్ రావు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యాధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆయన వెంటా జిల్లా డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

తహశీల్దార్ శంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయంలో బదిలీపై మహాదేవపూర్ మండలానికి తహసీల్దార్ గా విచ్చేసిన శంకర్‌ను శనివారం శాలువాతో సన్మానించిన డీసీసీ ఉపాధ్యక్షులు, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మద్దులపెల్లి సర్పంచ్ కొరల్ల సునీత -సురేందర్, సీనియర్ నాయకులు ఉడుత చిన్నయ్య.తదితరులు ఉన్నారు.

ఆంగ్ల భాషపై నైపుణ్యం పెంచుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని ఉన్నత పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులకు మండల స్థాయి స్పెల్ విజార్డ్ , స్టోరీ టెల్లింగ్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో స్పెల్ విజార్డ్ విభాగంలో కే.హరిణి జెడ్పిహెచ్ఎస్ కల్వల, జె.వర్షిత జడ్పిహెచ్ఎస్ పెనుగొండ, స్టోరీ టెల్లింగ్ విభాగంలో సిహెచ్.స్నేహ జడ్పిహెచ్ఎస్ పెనుగొండ, కే.అశ్విని జడ్పి హెచ్ఎస్ కేసముద్రం విలేజ్ విద్యార్థులు గెలుపొందారు. ఈ విద్యార్థులు ఈనెల 23న జరిగే జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారు. ఈ పోటీల్లో కేసముద్రం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో చదివే 8వ, 9వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 28 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్లను పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బండారు నరేందర్, జడ్పిహెచ్ఎస్ స్టేషన్ ప్రధాన ఉపాధ్యాయురాలు శాంత కుమారి,ఎల్టామండలకన్వీనర్ సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎల్టా ప్రతినిధులు, ఇంగ్లీష్ టీచర్స్ వెంకటేశ్వర్లు, కోటేశ్వర్లు, లక్ష్మపతి, శ్రీహరి, మంజుల, శ్రీనివాస్ పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవిజేతలను పలువురు అభినందించారు.

ఆంగ్ల బాష నైపుణ్యం తప్పనిసరి...

కొత్తగూడ : విద్యార్థులు ప్రపంచస్థాయి ప్రమాణాలను సాధించాలంటే ఆంగ్ల భాష నైపుణ్యం తప్పనిసరని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి స్పెల్ విజర్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ ఆంగ్ల బాష నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడం చారిత్రక అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు, మండల కన్వీనర్ నెల్లుట్ల భాస్కర్, కో కన్వీనర్ మస్తాన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత, రజిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంస పత్రాలు...

గూడూరు : ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించబడిన ఇంగ్లీషు స్టోరీటెలింగ్ పోటీల్లోని విజేతలకు శనివారం ప్రశంస పత్రాలు అందజేశారు గూడూరులో నిర్వహించిన ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయోధ్య పురం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి బానోతు నవీన్ కుమార్ మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరుకు చెందిన యం.హిమబిందు, స్పెల్ విజార్డ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) గూడూరుకు చెందిన విద్యార్థి జి.రేవంత్ మొదటి స్థానంలో నిలువగా, అదే పాఠశాలకు చెందిన విద్యార్థి డి.దేవేందర్ ద్వితీయ స్థానంలో నిలువగా వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ గూడూరు మండలం కన్వీనర్ డాక్టర్ పులుసం సాంబయ్య, కో-కన్వీనర్ పంతని సాంబయ్య గార్లు తెలియ జేశారు. కార్యక్రమంలో గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కాంతారావు, విజేతలకుఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మెంబర్స్ శరత్ బాబు, కల్పనాదేవి, శ్రీదేవి, రమాదేవి, శ్రీనివాస్, శ్రీధర్, కళ్యాణి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

ఆంగ్ల భాష పోటీలలో మరిపెడ విద్యార్థుల ప్రతిభ...

మరిపెడ : ఈఎల్‌టిపి ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఆంగ్ల భాషా నైపుణ్యాలపై జరిగిన (స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్) పోటీలలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థులు అతున్నత ప్రతిభ కనపరిచినారు. రెండు విభాగాలకు గాను స్పెల్‌విజార్డ్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులను విద్యార్థులు నందిగామ స్వరూప, గండి సాయిలు సాధించగా స్టోరీ టెల్లింగ్ విభాగంలో పావులూరి సాయి వెంకట్ ప్రథమ స్థానాన్ని సాధించాడు. మొత్తం నాలుగు బహుమతులలో మూడింటిని మోడల్ స్కూల్ విద్యార్థులు సాధించటం, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.సాగర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోవటం పట్ల ప్రిన్సిపాల్ ఇలియట్ ప్రేమ్ ఆనందం వ్యక్తం చేస్తు విద్యార్థులను అభినందించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు విద్యతోపాటు. అన్ని రంగాలలో ముందుండి ఆదర్శంగా నిలుస్తున్నారని. విద్యార్థుల భవిష్యత్తు కు కావలసిన అన్ని రకాల శిక్షణ ఇక్కడ లభిస్తుందన్నారు. గైడ్‌గా వ్యవహరించిన శ్రీమతి. పి.దీప్తిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్అభినందించారు.మోడల్ స్కూల్ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, విద్యార్థులు నైపుణ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని,బహుమతులు సాధించిన విద్యార్థులను స్థానిక సి.ఐ సాగర్ ప్రత్యేకంగా అభినందించారు.









ప్రజా గొంతుక నవతెలంగాణ పత్రిక

నవతెలంగాణ-బయ్యారం




నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రజా గొంతుకగా నవతెలంగాణ పత్రిక వార్తలను ప్రచురించడం సంతోషకరమని స్థానిక ఎస్ఐ రమాదేవి అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ దినపత్రికల విలువను కాపాడుతూ సామాజిక సమస్యలపై నవతెలంగాణ దినపత్రిక పోరాడుతోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెరువులను నింపండి

మునిగలవీడు సర్పంచ్ నల్లని నవీన్ రావు

నవతెలంగాణ-నెల్లికుదురు



ఎస్సారెస్పీ కాలువ ద్వారా మా మునిగల వీడు గ్రామంలోని నడిమికుంట చెరువు మామిడి చెరువు లోక రైతులను ఆదుకోవాలని ఇరిగేషన్ సిఈ సుధాకర్, ఎస్‌సీ వెంకటేశ్వర్‌లకు ఆ గ్రామ సర్పంచ్ నల్లానినవీన్ రావు శనివారం వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. శనివారం 15 ఆర్సి కాల్వను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామంలోని ఈ చెరువులకు ఎస్ఆర్ఎస్‌పి కాలువ ద్వారా నీళ్ల రాక చెరువులు నిండడం లేదని గ్రామాలను రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు కవితకు సమస్యను విన్నవించుకోగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు గతంలో కాలువను పరిష్కరించాలని ఎస్సారెస్పీ అధికారులకు చెప్పగా ఎస్ఆర్ఎస్‌పి అధికారులు స్పందించి శనివారం 15ఆర్ కాలువను పరిశీలించడానికి వచ్చారని, ఈ సందర్భంగా ఈ కాల్వకు ఒక తూము ఏర్పాటు చేసి గ్రామాల చెరువులకు నీరు రావడానికి 17 ఆర్ కాల్వ ద్వారా చెరువులను నింపాలని గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందించామని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 17 ఆర్ కాలువను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్య పూర్తయితే గ్రామంలోని రైతులు కష్టాలు కడతీరుతాయని ఆ చెరువు కింద ఉన్న రైతులు రెండు పంటలు వానాకాలం, యాసంగి పంటలు పండించుకొని జీవనం కొనసాగించవచ్చన్నారు. అధికారులు తొందరగా ఈ కాల్వ పనులు పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ రావు, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్ గౌడ్, తొర్రూర్ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్ మండల నాయకులు యసం రమేష్, బిక్కు నాయక్, గ్రామస్తులు శ్రీశైలం యాదవ్, దేవేందర్, జడల రఘు, హిమం పాషా, బైస లింగం, బాలరాజు, సైదులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త ఎడెల్లి యాదగిరి మృతి చెందగా శనివారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింగర్ రామోజీ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేష్, ఎంపీటీసీ చెంచు మన్నెమ్మ రాజిరెడ్డి, ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ సోమరాములు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

317 జీఓపై నిరసన

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని తిమ్మంపేటలో శనివారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయిన రోజును నిరసిస్తూ ఎస్టీయూ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సనప సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా తెచ్చిన 317 జీఓ తీసుకు వచ్చి ఉపా ధ్యాయుల జీవితాలను చిన్నాభిన్నం చేసిందన్నారు.భవిష్యత్‌లో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు త్వరలో చేపట్టే బదిలీల్లో వారు కోరుకున్న జిల్లాను వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల రవి, ఎస్వీఎన్ చారి, ప్రవీణ్, కమల్ హాసన్, వేంకటేశ్వర్లు, ఓదేలు, సత్యనారాయణ, స్వర్ణలత, కవితలు పాల్గొన్నారు.

ఓటును అమ్ముకోవడం మహాపాపం

డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్

నవతెలంగాణ-మంగపేట



ఓటును అమ్ముకోవడం మహా పాపమని అదే ఓటుతో బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలలుగన్న స్వరాష్ట్ర రాజ్యాన్ని సాధించుకుందామని డీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహరాజ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కమలాపురం, మంగపేట, రమణక్కపేట గ్రామాల్లో పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఆయా గ్రామాల్లో జెండా గద్దెలను ఆవిష్కరించి మాట్లాడారు. ఓట్లను అమ్ముకొని బానిసలుగా ఉందామా..? మన ఓట్లు మనమే వేసు కుని పాలకులవుదామో..? సబ్బండ కులాలకు చెందిన మెజార్టీ కులాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు ఆలోచించాలన్నారు. తెలంగాణలో అగకులాల రాజ్యాన్ని దింపి అణగారిన కులాలను అధికారంలోకి తేవడం కోసమే స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లుగా తెలిపారు. దేశంలోనే అత్యధిక జనాభా ఓట్లు బీసీ ఎస్సీ ఎస్టీల వేనని 90 శాతం ఉన్న ఈ ప్రజలే అధికారంలోకి రావాలన్నారు. పది శాతం లేని అగ్రకులాల చేతుల్లోకి పాలన వెల్లడంతో భూమి, రాజ్యం, సంపదను దోచుకుని మనల్ని బానిసలుగా చూస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పాదయాత్ర ఇన్చార్జి లక్ష్మణ్ మహారాజ్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు నెగిరెకంటి సురేష్, చిట్యాల రాజశేఖర్, బాలు, ఇల్లందుల సాంబయ్య, చరణ్, సాగర్, కరుణాకర్, యుగంధర్, గణపతి తరుణ్ రాజు శేఖర్, మండల నాయకులు సారయ్య, ఆది నారాయణ, కిషోర్, బీసీ ఎస్సి, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలి

నవతెలంగాణ-కొత్తగూడ



చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని గంగారం డాక్టర్ ప్రత్యుష అన్నారు. శనివారం మండలంలోని కార్లాయి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించి ప్రతి రోజు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇమ్యూనిటీ లేని విద్యార్థులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందించడం చాలా ముఖ్యమని, ఈ క్రమంలో పిల్లల్ని రోజూ ఉదయం ఓ అరగంట సేపు లేలేత ఎండలో ఉంచాలన్నారు. ఉదయాన్నే ఆరుబయట ఎండ తగిలే చోట కుటుంబ సభ్యులంతా కలిసి వ్యాయామం చేయడం, కాసేపు ఆడుకోవడం చేస్తే అటు శరీరానికి ఉత్సాహం ఇటు ఆరోగ్యం రెండూ సొంతమవుతాయన్నారు. ఇమ్యూనిటీని పెంచడంలో నిద్రదీ కీలకపాత్ర. అయితే ఈ మధ్య చిన్నారులంతా మొబైల్, టీవీ వంటి గ్యాడ్జెట్లతోనే ఎక్కువ సమయం గడుపుతూ అర్ధరాత్రి దాకా నిద్రను త్యాగం చేస్తున్నారు.పసి పిల్లలు కూడా వీటికే అంకితమవుతున్నారు. కాబట్టి ఈఅలవాటును మాన్పించి వారు సజావుగా నిద్రపోయేలా చేసే బాధ్యత తల్లిదండ్రులదేనని సూచించారు. చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా ఇంటివద్ద తల్లిదండ్రులు,పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రోత్స హించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో బాలాజీ మృతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన భూక్య బాలాజీ (51) తండ్రి హమ్ము మొక్క జొన్నల చెనులో కోతులు పడ్డాయని సమాచారం రాగానే కోతులని తరమడానికి వెళ్లిన బాలాజీ రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రంగాపురం రైల్వే గేట్ సమీపంలోని తన మొక్కజొన్న చేను వద్ద కోతులను పారద్రోలడానికి వెళ్తూ కేసముద్రం తాళ్లపూసలపల్లి రైల్వే స్టేషన్స్ మధ్య రైలు పట్టాలు దాటుతుండగా డౌన్ లైన్ పై వెళ్ళు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలుబండి ఢీ కొనడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు. శవపరీక్ష అనంతరం శవాన్ని మృతుని బంధువులకు అప్పగించారు.

దివంగత కవుల క్యాలెండర్ అందజేత

నవతెలంగాణ-జనగామ



కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ జిల్లా ఆధ్వర్యంలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సహకారంతో ఇటీవల ముద్రించిన జనగామ జిల్లా దివంగత కవుల క్యాలెండర్‌ను తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరిశంకర్‌కు క్యాలెండర్‌ను సంపాదకవర్గం శనివారం హైదరాబాద్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జూలూరి గౌరిశంకర్ మాట్లాడుతూ మరుగున పడిన దివంగత కవులను వెలికితీసి క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ డాక్టర్ నమోజు బాలాచారి, కాళోజి పురస్కార అవార్డు గ్రహీత, కవి కోటేశ్వర్ రెడ్డి, ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ, కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి,శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, సాయి మ్యూజికల్ ఆదినేత చిలుమోజు సాయికిరణ్, కవి హృదయం సాహిత్య వేదిక గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో ఏజెన్సీ మొదలుకొని మండలకేంద్రంలో విచ్చల విడిబెల్టు శాపులకి తోడు, గుడుంబా క్రయ విక్రయాలు చేబడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ళ మత్తులో పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్కువ ధరకు దొరకడంతో గుడుంబా తాగి రోగాల బారినపడి ఆర్థికంగా కుటుంబాలు చితికి పోతున్న ప్రభుత్వం కాని అధికారులు పట్టి పట్ట నట్లు వ్యవహరించుడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం పాలసి తీసుకొచ్చిన ప్రభుత్వం విపరీతంగా మద్యం రేట్లు పెంచడం వల్ల రోజువారి కూలీలు తాము సంపాదనలో సగం కూలి డబ్బులు తాగుడుకు ఖర్చు చేస్తూ కుటుంబాలు చిన్నా భిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన సునపో శ్రీనివాస్ గ్రామపంచాయతీలో వాటర్ మెన్‌గా పనిచేస్తూ విద్యుత్ షా గురై మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ మనోహర్ రంగయ్య రమేష్ వెంకన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట



పీఆర్టీయూ మండల శాఖ 2023 నూతన సంవత్సర క్యాలండర్‌ను మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ ఆవిష్కరించారు. శనివారం మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాజేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొదెం మేనక, గూళ్ల వెంకటయ్య, చింత లక్ష్మీనారాయణ, కె.నాగేందర్, ఈసం అనసూర్య, కోడి వెంకట్, అబ్బు సత్యనారాయణ, ఆక దామోదర్, చేరాల రాజేశ్వరరావు, పెట్రం సుదాకర్, పి. సాంబశివరావు, గణేష్, శివకుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, క్రాంతి కుమార్, సురేందర్, సునిల్, రఘు, పద్మావతి, నసీమ్ అత్తార్, సంతోష్‌లు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

టీఎన్జీవోస్ మహిళా విభాగం నూతన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ క్రిష్ణాదిత్య శనివారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్లో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో శనివారం టీఎన్జీవోస్ మహిళా విభాగం బాధ్యులు, మహిళా ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, అసోసియేట్ ప్రెసిడెంట్, సరిత, ట్రెజరర్ కవిత, వైస్ ప్రెసిడెంట్ వర్ష, జసింత, భార్గవి దేవి, ప్రనుష, శ్రీవాణి, సహకార్యదర్శులు, సౌమ్యరెడ్డి, స్రవంతి, శ్రావ్య, ఆర్మీ సెక్రెటరీ, భవిత, కల్చరల్ సెక్రెటరీ, లక్ష్మి, అనూష, శ్రీలత, తేజస్విని, జయ, జ్యోతి, సింధు, కిరణ్ కుమారి, రేణుక,ఇందిరా,మానస,భవిత, శ్వేత,రమాదేవి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.





పాలకుర్తి నుండి బీజేపీ జైత్రయాత్ర

కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు పాలకుర్తి నుండి బిజెపి జైత్రయాత్రను ప్రారంభిస్తున్నామని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలకుర్తి నియోజకవర్గ పరిశీలకులు పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల శివం గార్డెన్‌లో బిజెపి బూతు లెవెల్ నియోజకవర్గం స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన నైజాం పాలనను తలపిస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తిలో బిజెపి జెండాను ఎగురవేస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెదగాని సోమయ్య, శిక్షణ తరగతుల ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పాకానాటి దామోదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, బిజెపి మూడు జిల్లాల ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్, రంగు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, సౌడ రమేష్, రాష్ట్ర నాయకులు పూసాల శ్రీమాన్, శ్రీరాములు మురళి మనోహర్, సుంకరనేని కోటేశ్వర్, కార్యదర్శులు రచ్చ కుమార్, పి రామ్మోహన్ రెడ్డి, మోడేపల్లి సోమేశ్, గడ్డం నరేందర్, మండలఅధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షుడు పల్లె కుమార్, మండల రూరల్ అధ్యక్షుడు సురేష్, కొడకండ్ల మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, రాయపర్తి మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, దేవరుప్పుల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి నాయకులు పెద్దగోని రాజు, ఐర్నేని శ్రీనివాస్ రావు, ఎనగందుల శ్రవణ్, మారం రవికుమార్ కడుదుల నిరంజన్, దుంపల సంపత్, సోమేశ్వర్, హరికృష్ణ, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

తాడ్వాయి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి



నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలో క్షయవ్యాధి పూర్తి నిర్మూలనకు కృషి చేద్దామని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చిరంజీవి అన్నారు. శనివారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు తాడ్వాయి పిహెచ్సి పరిధిలో గల మేడారం, గంగారం, తాడ్వాయి సబ్ సెంటర్లలోని 46 మంది అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య సిబ్బంది సహకారంతో తెమడ నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను ములుగు జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు పంపించారు. ఈ సందర్భంగా తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు కలసికట్టుగా కృషి చేయాలని అన్నారు. గతంలో క్షయ (టిబి) అంటే భయపడేవారని తెలిపారు. ప్రస్తుతం క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఖరీదైన మందులు ఉచితంగా సరఫరా చేస్తుందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు చేయించుకొని ఆరు నెలలు మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందని తెలిపారు. క్షయవ్యాధి(టిబి) లక్షణాలను సులభంగా గుర్తించవచ్చునని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, తెమడలో రక్తం చారలు కనబడడం క్షయ వ్యాధి లక్షణాలని పేర్కొన్నారు. తెమడ పరీక్ష లేదా ఎక్స్‌రే ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారించవచ్చునని తెలిపారు. క్షయ వ్యాధి పరీక్షలను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు, అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చేస్తారని అయనతెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు ఇవ్వడంతోపాటు ప్రతి నెల రూ. 500 ప్రభుత్వం అందజేస్తుందన్నారు. క్షయ వ్యాధి గురించి అశ్రద్ధ వహించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రణధీర్, హెచ్ఈఓ సమ్మయ్య, పీహెచ్ఎన్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్లు ఖలీల్, సరస్వతి, ఆశా నోడల్ పర్సన్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు చేల తిరుపతయ్య, జయరాం, ముత్తయ్య, మేడ అనిల్, ఏఎన్ఎంలు రాజేశ్వరి, జయలక్ష్మి, మంగ, సునీత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పల్లాను కలిసిన నేతలు

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులుగా రెండోసారి నియమించబడిన, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించి పలువురు నేతలు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఎస్ఏటిఎస్ చైర్మన్‌గా నియమించబడిన డాక్టర్ ఈ.ఆంజనేయ గౌడ్‌ను, తెలంగాణ రాష్ట్ర టీఎస్ ఐఐసి చైర్మన్‌గా రెండోసారి నియమించబడిన గ్యాదరి బాలమల్లును, తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నూతనంగా నియమించబడిన కూర్మచలం అనిల్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మాజీ మండల అధ్యక్షులు కూనురు మహేష్ గౌడ్, ములుగు మండల అధికార ప్రతినిధి ముడుతన పెళ్లి మోహన్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి బల్గురి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

ఎన్‌బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ పస్తం సైదులు

నవతెలంగాణ-తొర్రూరు



పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆమోదించాలని నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,చైర్మన్ పస్తం సైదులు డిమాండ్ చేశారు.శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ఎన్‌బీబీజేఆర్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పస్తం సైదులు మాట్లాడారు. తరతరాలుగా సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా ,ఉద్యోగ రంగాలలో వెనుకబడిన బేడ(బుడగ)జంగం కులాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వేయి కోట్లతో బేడ(బుడగ)జంగలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2014 సంవత్సరంలో అధికారంలోకి రాగానే 100 రోజులలో వర్గీకరణ చేస్తామని బీజేపీ ఇచ్చిన ఎన్నికల హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని కోరారు. కేంద్రంలోని ప్రభుత్వ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తోందని ఆరోపించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి తన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సి వర్గీకరణ బిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.ఎస్సి వర్గీకరణతోనైన బేడ(బుడగ) జంగాల అభివృద్ధి జరిగేవిధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సి వర్గీకరణతో ఉపకులాలకు న్యాయం జరిగేలా చూడలని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక...

ఎన్‌బీబీజేఆర్పీఎస్ నూతన నేషనల్ సలహాదారుడు పేర్ల సమ్మయ్య, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కిన్నెర వెంకన్న,ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు పత్తి పవన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు పేర్ల సాయి ప్రసాద్, జిల్లా సలహాదారులు పేర్ల శ్రీనాథ్, తొర్రూర్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు పేర్ల రాములమ్మ, తొర్రూర్ డివిజన్ సోషల్ మీడియా ఉపధ్యక్షుడు పత్తి గణేష్, తొర్రూర్ డివిజన్ సలహాదారులు తూర్పటి కమరాజు,తొర్రూర్ చైల్డ్ ప్రొటెక్షన్ అధ్యక్షుడు అల్లం శ్రీను, తొర్రూర్ మండల అధ్యక్షుడు పేర్ల సాయి క్రిష్ణ, తొర్రూర్ మండల సలహాదారుడు టేకీ జంపన్న,తొర్రూర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పేర్ల సాయికిరణ్, దంతాలపల్లి గ్రామ కమిటీ సహకార్యదర్శి అల్లం గజనంద్,మహారాష్ట్ర పూణే జిల్లా ప్రధాన కార్యదర్శి,మహారాష్ట్ర పూణే జిల్లా సహకార్యదర్శి కొండపల్లి నర్సింహ, మహారాష్ట్ర పూణే జిల్లా కమిటీ నెంబర్ కొండపల్లి మహేష్,మహారాష్ట్ర పూణే డివిజన్ కమిటీ నెంబర్ కల్యాణి, వీరయ్య, మహారాష్ట్ర పూణే మండల కమిటీ నెంబర్ పస్తం రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమైక్య సంఘం నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ ప్రచార కమిటీ అధ్యక్షులు పత్తి వెంకన్న ,నేషనల్ కన్వీనర్ పేర్ల ముత్తయ్య, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు,తొర్రూర్ డివిజన్ ప్రచార కార్యదర్శి నర్కుటి రాజేష్, తొర్రూర్ డివిజన్ యూత్ కమిటీ నెంబర్ మిర్యాల నరసింహ, మహారాష్ట్ర పూణే జిల్లా ఇన్చార్జ్ పేర్ల ఆంజనేయులు,తొర్రూర్ మండల కమిటీ నెంబర్ నర్కుటి వెంకన్న బోడబుర్తి లక్ష్మణ్, ముంబై థనే జిల్లా అధ్యక్షుడు పస్తం శీను,పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

ఆట క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మండలకమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆట నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆట రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం సురేందర్ రావు, జిల్లా బాధ్యులు ధనసరి పాపయ్య, మండల బాధ్యులు బూర్క రాకేష్ శర్మ, సుంచ శ్రీనివాస్, పెనుక లక్ష్మయ్య, వజ్జ పుష్పలత, యాక లక్ష్మి, స్వప్న , పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఏజిఎఫ్ సేవలను వినియోగించుకోవాలి

సంక్రాంతి సంబరాల్లో ఎంపీపీ అన్నమనేని అప్పారావు



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ఆత్మస్థైర్యంతో ఆర్థికంగా సామాజికంగా అభివద్ధి పరచాలని లక్ష్యంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన తండ్రి ఆరూరి గట్టుమల్లు జ్ఞాపకార్థం ఏజిఎఫ్ ను ఫౌండేషన్ను స్థాపించి అందిస్తున్న వివిధ రకాల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఏ జి ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు రంగవల్లులు , వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్ సీసీలు గోలి కొమురయ్య స్వామి రైతుబంధు కోఆర్డినేటర్ యమునాచారి అబుబాకర్ సురేష్ వివో ఏలు కొండేటి సుమన్ దయాకర్ అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సోమన్న మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్‌నాయకులు

నవతెలంగాణ-వేలేరు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఎన్నిక కాబడ్డ నాయిని రాజెందర్ రెడ్డిని వేలేరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనివారం మ ర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి, స్వీట్ తినిపించి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా వేలేరు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు, సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకోబోతున్న కార్యాచరణపై చర్చ జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండ బుచ్చిరెడ్డి,మాజీ ఎంపిటిసి కత్తి సంపత్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, అక్కల శంకర్, కారం శ్రీనివాస్‌రెడ్డి, జుర్రు సంపత్, బత్తుల రాజయ్య, మొగిలిచెర్ల సుదర్శన్, కంకణాల వేణుగోపాల్‌రెడ్డిలు ఉన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలమేరకు శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్నూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సర్పంచ్ నలమాస సారయ్య ఆధ్వర్యంలోఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మండల నాయకులతో కలిసి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఠౌడిశెట్టి రాంబాబు, ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గొట్టం ప్రతాప్ రెడ్డి, కంది ప్రభాకర్, బద్దం రంగారెడ్డి, చందు రామ్, కొముురుమాల్లు, గబ్బేట కొమురయ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసకావద్దని, క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదివిన కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు సమాజ సేవకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గాజుల సునీల్ కుమార్, కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి మూల వేణు, రోహిత్, మంద వికాస్, నర్ర రామ్, కొమ్ముల సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రవాణా కార్మిక యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండతెలంగాణ రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మంది రమణ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరీక్షించాలని, డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రవాణా యాత్రను జయప్రదం చేయాలని హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్లో ఇమ్మడి సుధాకర్ నాయకత్వంలో మూడు అడ్డాలలో వాల్పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి సుధాకర్, ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయకుండా, కనీస సమస్యలు పరిష్కారం చేయకుండా, వారి భద్రతకోసం పని చేయకుండా కాలయాపన చేస్తుందని, విమర్శించారు. రేపు జరగబోయే కార్మిక యాత్రలో అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరం



నవతెలంగాణ-ధర్మసాగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరంగా మారిందని గుంటిపల్లి రేణుక శనివారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ సహకారంతో ముప్పారం గ్రామ పరిరక్షణ సమితి కన్వీనర్ గుంటిపల్లి రేణుక రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. శనివారం మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన దిడ్డి రజితమల్లేష్ గత కొంత కాలంగా కడుపు నెప్పి సహా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఉన్నత వైద్య శస్త్ర చికిత్సల నిమత్తం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని డాక్టర్లు సూచించగా నిమ్స్ ఆస్పత్రి వర్గాలు రజితకు వైద్య పరీక్షలు నిర్వహించి అత్యవసర శస్త్ర చికిత్స అవసరమని సూచించారు. ఇందుకు గాను రూ.3 లక్షలకు వైద్య ఖర్చులవుతాయని అంచనా వేయగా శస్త్ర చికిత్స కోసం మొత్తాన్ని రూ.3 లక్షలను సిఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరీ చేయిం చారు. ఎంఎల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారంతో సిఎం కేసిఆర్ స్పందించి,రూ.3లక్షల మంజూరీ చేసి తక్షణమే వైద్య చికిత్సలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు రూ.3లక్షల చెక్కును ముప్పారం గ్రామ పరిరక్షణ సమితి కన్వీనర్ గుంటిపల్లి రేణుక బాధితురాలికి అందచేశారు. ఈ సందర్భంగా సిఎం కేసిఆర్‌కు, ఎంఎల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి, గుంటిపల్లి వెంకట్ కు, కోతి సాంబ రాజుకు ఆమే కతజ్ఞతలు తెలియచేశారు.

రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మడిపల్లి సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్ రూపొం దించిన నూతన సంవత్సరం క్యాలండర్ 2023 ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు రూపిరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, నాయకులు రామంచ దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అక్రమాలను ఎండగట్టాలి : కొండేటి



నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ఎండగడుతూ కేంద్రంలోని భాజాప ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. బీజేపీ నియోజకవర్గం స్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో భాగంగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రం లక్ష్మీ గార్డెన్ లో జరిగిన జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు వర్చువల్‌గా పాల్గొన్న బూత్ అధ్యక్షుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు విరివిగా వివరించి ఎల్లవేళలా ప్రజలకు కార్యకర్తలు అందుబాటులో ఉండి వారికి సేవ చేయాలని కార్యకర్తలకు, బూత్ అధ్యక్షులకు కొండేటి శ్రీధర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ద్వంద వైఖరిని ఎండగట్టారు. ప్రజలను ధరణి పేరుతో భూములను గుంజుకుంటూ వారి కుటుంబం అభివద్ధి చెందేలా చేసుకుంటున్నారు.తప్ప ప్రజలకు ఎటువంటి అభివద్ధి కార్యక్రమాలు అందేలా చేయడం లేదని అన్నారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కూడా ప్రజలను బెదిరింపులకు గురిచేస్తూ భూములను లాక్కుంటూ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇప్పటివరకు నిర్మించకుండా ప్రజలకు అన్యాయం చేశారని, దళిత బంధు ఇస్తానని చెప్పి దళితులకు ఇప్పటివరకు దళిత బంధు ఇచ్చినదాఖలాలు కనిపించడం లేదని అన్నారు. పథకాలను తీసుకువస్తాను వర్ధన్నపేటను బాగా అభివద్ధి చేస్తానని చెప్పిన మాటలన్నీ నీటి మూటలు అయ్యాయని ఎద్దేవాచేశారు. ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకొని బీజేపీని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కా ర్పొరేటర్లు గురుమూర్తి, శివకుమార్, జలగం అనిత రంజిత్, రవినాయక్, కిసాన్‌మోర్చా రాష్ట్రఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ము త్తిరెడ్డి కేశవరెడ్డి, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షు లు బూత్ అధ్యక్షులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రాంతి సంపర్క్‌లో ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు

ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు - జీఆర్పీ స్టేషన్‌కు తరలింపు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్‌లో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం మధ్యాహ్నం లా అండ్ ఆర్డర్, జీఆర్పీ పోలీసులు విస్తతంగా తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి చైన్ స్నాచర్స్ రైలులో పారిపోతున్నట్లు పోలీసు ఉన్నతాధికారుల సమాచారం మేరకు ఈ తనిఖీలను చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కాజీపేట రైల్వేజంక్షన్‌లో పోలీసులు రైలు 15 నిమిషాల పాటు నిలిపి తనిఖీలు చేసి ఇద్దరు అనుమానిత వ్యక్తులను పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వివరాలు ఇలా ఉన్నాయి యశ్వంతపూర్ హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య నడిచే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో హైదరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి కొందరు చైన్‌స్నాచర్లు పారిపోతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు జిల్లా పోలీసు యంత్రాంగం కు సమాచారం అందించారు. దీంతో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు జంక్షన్‌కు వచ్చే కొద్దినిమిషాల ముందు ఒక్కసారిగా చాలామంది పోలీసులు రైల్వే జంక్షన్ కు చేరుకున్నారు. కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ సంపర్క్ క్రాంతి రైలులో విస్తృత తనిఖీలు చేపట్టాలని 15 నిమిషాల పాటు రైలును నిలుపాలని రైల్వే అధికారులను కోరారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలునిలువగానే లాఅండ్‌ఆర్డర్, మఫ్టీ పోలీసులు జీఆర్పి, ఆర్పీఎఫ్ పోలీసులు అనుమానిత ప్రతి ఒక్కరిని తనిఖీలు చేశారు. రైలులో 15 నిమిషాల పాటు జరిపిన విస్తృత తనిఖీలలో ఇద్దరు అనుమానిత వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని జీఆర్పి స్టేషన్‌కుతరలించారు. పోలీసులు అదుపులో తీసుకున్న ఇద్దరువ్యక్తుల వద్ద రూ.2లక్షల నగదు, ఉం డటంతో పోలీసులు అడుగగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు సమాచారం రైల్వే జంక్షన్ లో ఒక్కసారిగా వందల మంది పోలీసులు చేరి వివిధ రైళ్ళద్వారాస్టేషన్ మీదుగా వచ్చి పోయే ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీలు చేయడంతో ఏదో జరగరానిది జరిగిందని రైలు ప్రయాణికులు ఉలికిపడ్డారు.

తర్వాత రైలులో చైన్ స్నాచర్లు ప్రయాణిస్తున్నట్లు తెలుసుకున్నరైలు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు, అప్పటికే రైలు కదలడంతో చైన్ స్నాచర్లు అదే రైలులో ప్రయాణిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సిగ్నల్‌తో కాజీపేట ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందం రైలులో అనుమానిత ప్రయాణికులను తనిఖీ చేసుకుంటూ బల్లార్షా వరకు తరలి వెళ్లినట్లు సమాచారం. రైలులో చైన్స్ స్నాచర్ల ప్రయాణించిందికాజీపేట జీఆర్పి పోలీసుల అదుపులో ఉన్న అనుమానిత వ్యక్తులు నిజమైన చైన్ స్నాచర్ల కాదో వేచి చూడాల్సిందే.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించాలని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, వివిద కుల సంఘాల ప్రతినిధులు పోతరాజు రాజేందర్, ప్రభాకర్, మల్లికార్జున్, వలుస రాజేందర్, దాసరి రాజు, ఆలేటి అశోక్, గంట సత్యం, మధు, బండి అశోక్, సతీష్, కందుకూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

యుటియఫ్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో టీఎస్ యుటియఫ్ డైరీని శనివారం ఎంఈవో చదువుల సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించిన వివరాలు, ప్రభుత్వ ఉత్తర్వులతో డైరీ సమగ్రంగా, అందరికీ ఉపయోగపడే విధంగా ఉందన్నారు. మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న కషిని అభినందించారు. అలాగే మరొక అతిథి పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ చిట్యాల రమేష్ బాబు మాట్లాడుతూ గత సంవత్సరము వచ్చిన అన్ని జీవోలను కలిపి సమగ్రంగా ఒక బుక్‌లెట్ టీఎస్ యుటిఎఫ్ అందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు పాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో కొంత వెనుకబడి ఉందని తెలియజేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగుల డిఏను వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, మండల అధ్యక్షుడు పాక శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి గుండు కరుణాకర్ వరంగంటి సంపత్, పి. ప్రసాద్, రాజేంద్రప్రసాద్, పి.ప్రసన్నలక్ష్మి, కతీజిల్‌కుబ్రా, సాంబయ్య, దుర్గ భవాని, శ్రీదేవి, చంద్రమౌళి, ఎండి జలీల్ తదితరులు పాల్గొన్నారు.

మెయిన్స్‌లో అవకాశం కల్పించాలని డీవైఎఫ్ఐ ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్ లో రన్నింగ్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ లో అవకాశం కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి మాట్లాడారు గతంలో నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షల్లో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన హైకోర్టు ఆర్డర్ ను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, పాత పద్ధతిలోనే లాంగ్ జంప్ సంబంధించిన పురుషులకు 3.8, మహిళలకు 2.2, షార్ట్ పుట్ పురుషులకు 5.6, మహిళలకు 3.75 లలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొత్త పద్ధతితో ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభ్యర్థులు నష్టపోయారని, ఉద్యోగాలు ఇస్తామంటూనే, అనేక ఆంక్షలు పేరుతో ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. రన్నింగ్లో అర్హత సాధించిన వారికి అవకాశం కల్పించాలని హైకోర్టు ఆర్డర్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, మాటూరి సతీష్, గంధసిరి బిక్షపతి, చిలుక జంపయ్య, ఇటికాల భాస్కర్, యం.తిరుపతి, పున్నం సంతోష్, పోడేటి కుమార్, యం.శ్రీనివాస్, పీ. మహేందర్, యం. రంజిత్, జె. కష్ణమూర్తి, ఆర్ సతీష్, శ్రీకాంత్, యేసు, మురళి పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రతిభను పెంపొందించుకోవాలని హనుమకొండ ట్రాఫిక్ సిఐ రవికుమార్ అన్నారు. శనివారం కుమార్‌పల్లి మార్కెట్‌లోని న్యూ లయోలా హైస్కూల్‌లో నిర్వహించిన న్యూలిస్టు సైన్స్ టాలెంట్ ఫెస్టివల్ 2023, సైన్స్‌ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన పాటలు, స్కిట్స్, 80 ఎగ్జిబిట్స్ అందరిని అలరించాయి.

ఈ కార్యక్రమంలో కెయు ప్రొఫెసర్ వెంకటయ్య, పాఠశాల కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్, సుప్రజ, కార్తీక్, జర్నలిస్టు దండు మోహన్, శంషోద్దీన్‌లు శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలి

నవతెలంగాణ-రాయపర్తి

ప్రపంచాన్ని శాసిస్తున్న ఏకైక భాష ఆంగ్లము కనుక గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలని రాయపర్తి హెచ్‌ఎం అజ్మీర ఉమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో జేరిపోతుల దీపిక (రాయపర్తి), కె భవ్యశ్రీ (కొండాపురం) ప్రథమ బహుమతిపొందగా, జి సంజన (కొండూరు), ఎం ఆదిత్య (కొండాపురం) విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందిన్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రావుల భాస్కర్‌రావు, ఏబీఎన్ చార్యులు, సుదర్శనం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

శాయంపేట : విద్యార్థులు ఆంగ్ల భాష పై నైపుణ్యాన్ని పెంపొందించుకొని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్. సీతాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ బాలికల పాఠశాలలో శనివారం ఎల్టా హనుమకొండ ఆధ్వర్యంలో మండల స్థాయి స్పెల్ వీజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్ను నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాంపిటీషన్లో పాల్గొన్నారు. స్పెల్ వీజార్డులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో భానుశ్రీ, పి.చరణ్ రాజ్ నిలువగా, స్టోరీ టెల్లింగ్ లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో కే.వర్షిత, ఎం. రోహిని నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈనెల 22న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్లు రాజీ బాపు, వీనోల్య కల్పన, ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో శనివారం మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభ సమావేశంలో నోడల్ అధికారి లింగారెడ్డి, జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి ప్రధానోపాధ్యాయులు ఎండి.జలీల్ మాట్లాడారు. (ఎల్టా) ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ నేర్పించటానికి విశేష కృషి చేస్తూ ఇంగ్లీషు భాషాభివద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. అలాగే ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషపై పట్టు నేటి సమాజంలో ఎంతో అవసరమని చెప్పారు. అనంతరం ఎంఈఓ సత్యనారాయణ రావు మాట్లాడుతూ స్పెల్ విజార్డ్ కార్యక్రమం ఇంగ్లీషు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తోంది అన్నారు.స్పెల్ విజార్డ్ ఈ స్పెల్‌విజార్డ్ కార్యక్రమ మండల ఇంచార్జ్ అయిన ఎల్ వంశీ మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాంతి కిరణ్, వెంకటేశ్వర్లు, కె జి బి వి స్పెషల్ ఆ ఫీసర్ మాధవి, మోడల్ స్కూల్, కేజీబీవీ, చౌటపల్లి తదితర పాఠశాలల నుండి గైడ్ టీచర్లు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (టిఎస్ ఎస్ సి ఇ ఆర్టి), భారతి ఫౌండేషన్ ఆధ్వర్యములో మండల స్థాయిలో శనివారం రోజున విద్యార్థులకు స్పెల్ విజార్డ్ , స్టోరీ టెల్లింగ్ పోటీలను జెడ్పిహెచెస్ వేలేరులో ఎల్టా మండల కో-కన్వీనర్ జెడ్పిహెచెస్ వేలేరు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు రామంచ తబిత ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలలో మండలంలోని కేజీబీవీ, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో చదివే 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, బాస్కర్, ఊర్మిళ, గడ్డి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

భవిష్యత్తును నిర్ణయించేది విద్యార్థి దశనే



నవతెలంగాణ-హసన్‌పర్తి

భవిష్యత్తును నిర్ణయించేది విద్యార్థి దశ అని యోగ విజ్ఞాన కేంద్ర వ్యవస్థాపకుడు, ప్రముఖ ధ్యాన సాధకుడు సద్గురు జగన్ గురూజీ అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో శనివారం పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్‌మోహన్ అధ్యక్షతన విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏపనైనా చిన్నతనం నుంచి ఇష్టంతో చేస్తే తాను తలపెట్టిన పనిలో తప్పకుండా సఫలీకృతం అవుతారని, తన కళలను నెరవేర్చుకోగలుగుతారని అన్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయం చాలా గొప్పదని ప్రపంచదేశాలలో భారతీయ సంస్కృతి, ఆచార వ్యవహారాలతో ఎంతో ఉపయుక్తంగా అవుతున్నందుకు మనమెంతో గర్వపడాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రాబోవు తరాలకు సంస్కృతి సాంప్రదాయాల్లోఒక రోల్ మోడల్‌గా నిలవాలన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి ఒక గోల్‌ని నిర్ణయించుకొని దానిని సఫలీకృతం కావడానికి ఇష్టంతో చదువాలని అలా చదువుకున్నపుడే మనం మన కళలను సాకారం చేసుకోగలుగుతామన్నారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి 2023 జాతర బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని హనుమకొండ జిల్లాకలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్‌ని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆహ్వానించారు. దేవాలయ ఆవరణలో కళ్యాణకట్ట, ఒగ్గు, బ్రాహ్మణుల విశ్రాంతిభవనం నిర్మాణానికి ప్రణాళిక, అంచనా ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందించగా నిర్మాణాలకు సానుకూలంగా స్పందించడం జరిగిందని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్ల గురించి ఈవోని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

జాతీయ యువజన పురస్కారానికి ఎంపికైన జక్కి శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి శ్రీకాంత్‌కు జాతీయ యువజన పురస్కారానికి ఎంపికైనట్లు భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈనెల 12 నుండి 16వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలో హుబ్లీ ధార్వాడ్ నగరాల్లో జరిగే 26వ జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా ప్రధానమంత్రి చేతులమీదుగా ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించింది. జాతీయస్థాయి యువజన పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని గత పదేళ్లుగా సామాజిక సేవ చేస్తున్న తనను భారత ప్రభుత్వం గుర్తించి జాతీయ యువజన పురస్కారాన్ని అందించడం నా సేవకు ప్రతిఫలంఅని, ఎంతో స్ఫూర్తిదాయకమని భవిష్యత్తులో మరెన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం కషి చేస్తానని శ్రీకాంత్ అన్నారు. సామాజిక సేవ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు పోవడంలో నా వంతు పాత్ర ఉంటుందని నల్లబెల్లి గ్రామ ప్రజలకు, గ్రామానికి అభివద్ధి చేయడంలో ముందు వరుసలో ఉంటానని మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజాసమస్యలపై కొట్లాడుతానని అన్నారు. నిరంతరం నన్ను ఎంతో ప్రోత్సహించిన నల్లబెల్లి గ్రామ ప్రజలకు ఆదర్శ సామాజిక ప్రగతి యువజన సంఘం సభ్యులకు అంబేద్కర్ వాదులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు, పాత్రికేయులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనం సీజ్ : ఎస్సై

నవతెలంగాణ-వర్ధన్నపేట

వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే సదరు వాహనం సీజ్ చేయబడుతుందని వాహనదారులను వర్ధన్నపేట ఎస్సై రామారావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు క్రమశిక్షణతో కూడిన నిబంధనలు ను కొనసాగించేందుకు పోలీస్ కమిషనర్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నెల 17వ తేది తరువాత ఇక వాహనదారులు తమ వాహనాల నడిపేందుకుగాను అవసరమయిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగివుండాలని ఎస్సై రామారావు అన్నారు. వాహనదారులు ఏవరైనా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపితే వారి వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడంతో పాటు వాహన యజమానిపై మోటార్ వెహికిల్ యాక్ట్ 180 , 181 సెక్షన్ల అనుసరించి కోర్టులో చార్జ్ షీట్ సమర్పించడం జరుగుతుందని అన్నారు.

13 నుండి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 13 ,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ స్వార్ధ కన్వెన్షన్ సెంటర్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయులు ,విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం సంఘం జిల్లా కార్యాలయంలో మహాసభల గోడ పత్రికలను జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ మహాసభల గొడపత్రికల ఆవిష్కరణలో టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు మేకరి దామోదర్, కోశాధికారి ప్రసాదరావు, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, నామోజు శ్రీనివాస్, కే. లింగమూర్తి, పాక శ్రీనివాస్, కే.రమేష్, పోషాల కుమారస్వామి, జి.విజయ్, మండలాల బాధ్యులు ఏ వేణుమాధవ్, వి.నరసింహారావు, డి.రవీందర్, ఇ.రాజిరెడ్డి, టీవీ.సత్యనారాయణ, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభ జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 11న బెంగళూరులో జరగబోయే ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల జాతీయ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు దుప్పటి మొగిలి మాదిగ, దుప్పటి ప్రవీణ్, సంఘాల సుమన్, కొమ్ము అఖిల్, దుప్పటి సుధాకర్, రాజయ్య రాజు, అన్నయ్య ప్రణయ్, రాజు, సుమన్, రవి, అఖిల్, అజయ్ పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయండి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కేతపాక సునితరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో కంటి వెలుగు అవగాహన సదస్సు శనివారం ఎంపీడీఓ రామక్రిష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనవరి 18 నుంచి 100 రోజుల పాటు ప్రతి పల్లెలో జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేసి కంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను, సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, డీఎంహెచ్ఓ సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ యాకూబ్‌పాషా, డాక్టర్ మదన్‌మోహన్, డీఐఓ గీతాలక్ష్మీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, ఉమశ్రీ, సీహెచ్ఓ మాధవరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు కందుకూరి సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్‌తో పాటు వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్‌లు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఎస్సీ కమ్యూనిటీ భవనం



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని దళిత కాలనీలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం కేవలం పిల్లర్ల వరకే నిర్మాణం చేపట్టి చేతులు దులుపుతున్నట్లు వైయస్సార్ టిపి మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ తెలిపారు. శనివారం ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శిలాఫలకం వేసి ఏడాది గడిచిన ఇప్పటివరకు కేవలం పిల్లర్లకే పరిమితమైందని విమర్శించారు. ఇదే విషయమే అధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ తో వేగవంతంగా పనులు చేయించి కమ్యూనిటీ భవనాన్ని వాడకలోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు కుమార్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన క్యాంపు కార్యాలయం



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ బాలస ముద్రం లోని క్యాంపు కార్యాల యంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గురుస్వామి వేద పండితులు రామకష్ణ శర్మ నేతత్వంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక మాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహెూన్నత పూజ కార్యక్రమంలో చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్-రేవతి భాస్కర్లు కుటుంబ సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామి సేవలో లినమైపోయారు.. అర్చకులు రామకష్ణ శర్మ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి,గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి పంచామతాలతో మహాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ పూజ కార్యక్రమంలో భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు శేషగిరిరావు, గురుస్వాములు నాగేశ్వరరావు, రాచర్ల జగన్,కోన శ్రీకర్,కొండా శ్రీను,పున్నం చందర్, పలువురు స్వాములు,కన్నె స్వాములు,అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.